RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్

ప్రజల గొంతుక - నిజం కోసం..

ఆఫ్ ప్రజలు



ఎకరం ఏకంగా
237 కోట్లు

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, మే 30, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 40 | పేజీలు: 8 | వెల : రూ.1



## మద్దతు ధరకే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం

### :::: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్ : మద్దతు ధరకే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అకాల వర్షాలతో పలుచోట్ల ధాన్యం తడిసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గార్లపాడులో మాట్లాడుతూ. మద్దతు ధరకే తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేశామన్నారు. ప్రభుత్వంపై బురదచల్లేందుకే ప్రతిపక్ష పార్టీల దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 9,214 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని ఎం ఎస్ పి ధరకే కొనుగోలు చేశామని, రైతులు కన్నీళ్లు పెట్టకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

# సమగ్ర సంక్షేమ కార్డును రూపొందించాలి



హైదరాబాద్ : ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా సమగ్ర సంక్షేమ కార్డును రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వార ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని,అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తో పాటు ఇతర ఉన్నతాధికారుల సమీక్షలో ముఖ్యమంత్రి ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ విధానం అనుసరించడం వల్ల నిజమైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని,అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు,ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, బీమా పథకాలు, ప్రభుత్వం తీసుకొస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ జరగాలని సూచించారు. ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని,వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డుతో లింక్ చేయాలని చెప్పారు.



## జూన్ 5 తరువాతే తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

హైద్రాబాద్ మే 29 : వాయిస్ టుడే : ఈసారి నైరుతి రుతుపవనాల ఆగమనం మరింత ఆలస్యం కానుంది. జూన్ 4, 5 తేదీల్లో కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఈ మేరకు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 26న కేరళ తీరాన్ని తాకుతాయని వాతావరణ శాఖ ముందుగా అంచనా వేసినప్పటికీ దానికి భిన్నంగా రుతుపవనాల కదలికలు ఉన్నాయి. గతేడాది మే 24న కేరళ తీరాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు అప్పటి అంచనా కంటే 8 రోజులు ముందే ప్రవేశించాయి. 2025లో మే 26న తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి.

### ఎల్నినో ప్రభావంతో

ఈ ఏడాది వానాకాలం కొంత ఆలస్యంగా ప్రారంభం కానుంది. ప్రస్తుతం వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం జూన్ ఐదో తేదీ తర్వాతే తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకుతాయని తెలుస్తోంది. భారతదేశ దక్షిణ ప్రాంతాన్ని ఈ నెల 25న తాకుతాయని వాతావరణ శాఖ తొలుత అంచనా వేసినా ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రుతుపవనాల కదలికల్లో వేగం అధికంగా తగ్గింది.

### శ్రీలంక వరకు వచ్చి

ఇప్పటి వరకు హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో విస్తరిస్తూ వచ్చిన పవనాలు శ్రీలంక సగం వరకు వచ్చి ఆగిపోయాయి. ఈ ఏడాది వానాకాలంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని ఇప్పటికే భారత వాతావరణ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. సాధారణంగా అయితే మే నెల చివరికల్లా తెలంగాణ రాష్ట్రాన్ని

(మిగతా 2వ పేజీలో)



## కర్ణాటక సీఎంగా శివకుమార్

న్యూఢిల్లీ, మే 30, ( వాయిస్ టుడే) : కర్ణాటక రాజకీయాల్లో ప్రస్తుతం వినిపిస్తున్న పేరు డీకే శివకుమార్. డిప్యూటీ సీఎంకే ఉన్న ఆయన మరికొన్ని రోజుల్లో కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇదివరకే సీఎం సిద్ధరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్ చంద్ గెహ్లాద్ ఆమోదించారు. దాంతో శివకుమార్ సీఎం పదవికి లైన్ క్లియర్ అయింది. దాదాపు మూడేళ్లుగా సీఎం పదవి కోసం డీకే శివకుమార్ ఎదురు చూస్తున్నారు. సిద్ధరామయ్య తరువాత కర్ణాటక కొత్త సీఎం శివకుమార్ అంటూ ఏర్పాట్లు చకాచకా జరుగుతున్నాయి. అదే సమయంలో డీకే శివకుమార్ ఆస్తులు, కార్ల వివరాలు, లగ్జరీ విషయాలపై ప్రజలు సెర్చ్ చేస్తున్నారు. ప్రజలు కేవలం ఆయన రాజకీయాల గురించే కాకుండా, ఆయన లైఫ్ స్టైల్, కార్ కలెక్షన్ గురించి వివరాలు బయటకు వస్తున్నాయి. శివకుమార్ ఆస్తుల విలువ రూ.1400 కోట్ల రూపాయల కంటే ఎక్కువ అని తెలుస్తోంది.

### డీకే శివకుమార్ దగ్గర ఏ కారు ఉంది?

కాబోయే సీఎం డీకే శివకుమార్ దేశంలోని అత్యంత ధనిక రాజకీయ నేతలలో ఒకరు. సమాచారం ప్రకారం, ఆయనకు సుమారు 1,414 కోట్ల రూపాయల ఆస్తి ఉంది. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏంటంటే, ఇంత భారీ ఆస్తి ఉన్నప్పటికీ ఆయన వద్ద కేవలం ఒకే ఒక్క కారు ఉంది. ఆయన 2002 మోడల్‌కు చెందిన టొయోటా క్వాలిస్ ాఖ౦ వాడుతున్నారు. ఈ వాహనం విలువ దాదాపు 8.35 లక్షల రూపాయలుగా ఉంది. కోట్ల రూపాయల ఆస్తి ఉన్నప్పటికీ నేటికీ తన పాత కారును భద్రంగా దాచుకున్నారనే విషయం తెలిసి

(మిగతా 2వ పేజీలో)

# సొంతంగా సెక్స్ వర్కర్లుగా మారడం నేరం కాదు

### సెక్స్ వర్కర్ల హక్కుల రక్షణకు సుప్రీంకోర్టు చారిత్రాత్మక మార్గదర్శకాలు!



న్యూఢిల్లీ, మే 30, ( వాయిస్ టుడే) : దేశంలో మానవ అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు సెక్స్ వర్కర్ల హక్కులను కాపాడేందుకు సుప్రీంకోర్టు చారిత్రాత్మకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. స్వచ్ఛందంగా లైంగిక వృత్తి (సెక్స్ వర్కర్లుగా మారుతున్న వారు)ని ఎంచుకున్న వయోజనులకు, బలవంతంగా ఈ రొంపిలోకి లాగిన బాధితులకు మధ్య స్పష్టమైన తేడాను గుర్తించాలని అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వానికి, పోలీసులకు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం దేశంలో ప్రతి ఒక్కరికీ గౌరవంగా జీవించే హక్కు ఉందని, కేవలం లైంగిక వృత్తిలో ఉందనే ఏకైక కారణంతో ఏ తల్లి నుంచైనా ఆమె బిడ్డను బలవంతంగా వేరు చేయలేరని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది.తన వ్యక్తిగత కారణాలతో సొంతంగా, ఇష్టంతో సెక్స్ వర్క్ నిర్వహించే వయోజనులపై అనవసరంగా దాడులు చేయడం, వారిని వేధించడం లేదా క్రిమినల్ కేసులు పెట్టడం చట్టవిరుద్ధమని సుప్రీంకోర్టు పోలీసులను ఆదేశించింది. అలాగే, రెస్క్యూ ఆపరేషన్లు లేదా దాడులు నిర్వహించే సమయంలో సెక్స్ వర్కర్ల ఫోటోలు, వీడియోలను ప్రసారం చేయడం లేదా వారి గుర్తింపును వెల్లడించడం తీవ్రమైన నేరమని

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ వరికి కేంద్రం బ్రేక్

### 25 లక్షల ఎకరాల్లో సాగు తగ్గింపు టార్గెట్



హైదరాబాద్ మే 30, ( వాయిస్ టుడే) : తెలంగాణ గడ్డపై పారుతున్న జలకళతో వరి సాగు రికార్డులు సృష్టిస్తుంటే.. కేంద్ర ప్రభుత్వం మాత్రం దీనికి కళ్లెం వేసేందుకు సిద్ధమైంది. దేశవ్యాప్తంగా వరి సాగును తగ్గించి, ఆ స్థానంలో నూనెగింజలు, పప్పుధాన్యాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో కేంద్రం భారీ ప్రణాళికను ప్రకటించింది. రాబోయే ఐదేళ్లలో దేశవ్యాప్తంగా 2.5 కోట్ల ఎకరాల్లో వరి సాగును తగ్గించాలని నిర్ణయించగా, అందులో ఏకంగా 10 శాతం అంటే 25 లక్షల ఎకరాలు బాధ్యతను ఒక్క తెలంగాణకే అప్పగించడం ఇప్పుడు రాష్ట్ర వ్యవసాయ రంగంలో కలకలం రేపుతోంది. మూడేళ్లలో తెలంగాణలో వరి సాగు విస్తీర్ణం 16 లక్షల ఎకరాల మేర పెరిగి, ప్రస్తుతం 133 లక్షల ఎకరాలకు చేరుకుంది. ఏటా సుమారు 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తోంది. యాంత్రీకరణ పెరగడం, ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఉండటంతో పాటు రేవంత్ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ. 500 బోనస్ పథకం రైతులకు వరిపై మరింత మక్కువ పెంచింది. ఫలితంగా కేంద్ర గోదాముల్లో ధాన్యం నిల్వలు నిండిపోయి, కొత్త పంటను నిల్వ చేసేందుకు స్థలం లేని పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగానే ప్రతి ఏటా

(మిగతా 2వ పేజీలో)



## అమెరికా, ఇరాన్ మధ్య మహా ఒప్పందం ఖరారు!

### డొనాల్డ్ ట్రంప్ సంతకంపై ఉత్కంఠ

న్యూఢిల్లీ, మే 30, ( వాయిస్ టుడే) : పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. శాంతి ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల మధ్య అమెరికా, ఇరాన్‌లు 60 రోజుల పాటు కాల్పుల విరమణను పొడిగించే ఒప్పందానికి అంగీకరించాయి. అయితే, ఈ అవగాహన ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ట్రంప్ ఓకే చేస్తే.. మరో 2 నెలలపాటు సీజ్ ఫైర్ కొనసాగుతుందని, పరిస్థితుల్లో కొంత మార్పు ఉంటుందని పలు దేశాలు భావిస్తున్నాయి.

### అమెరికా- ఇరాన్ మధ్య ఒప్పందం కుదురుతుందా?

న్యూస్ ఏజెన్సీ ాఖీ౦ వర్గాల సమాచారం ప్రకారం.. అమెరికా– ఇరాన్ కాల్పుల విరమణను పొడిగించడంతో పాటు ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలు ప్రారంభించడానికి అంగీకరించాయి. AXIOS నివేదిక ప్రకారం, ఇరాన్‌లో కూడా ఈ ఒప్పందం ముసాయిదాపై చర్చలు మొదలయ్యాయి. అమెరికా, ఇరాన్ అధినేతలు ఈ ఒప్పందంపై సంతకాలు చేయాల్సి ఉంటుంది.అమెరికా, ఇరాన్ మధ్య ప్రతిపాదిత ఈ అవగాహన ఒప్పందం గురించి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు తెలియజేశామని, అయితే ఆయన ఇంకా దీనిపై సంతకం చేయలేదని అమెరికా అధికారి ఒకరు తెలిపారు. ఈ తాజా ఒప్పందంపై సంతకం చేయాలా.. వద్దా అని ఆలోచించుకోవడానికి తనకు కొన్ని రోజులు కావాలని ట్రంప్ ట్విస్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధిలో టోల్ వసూలు తాత్కాలికంగా నిలిపివేస్తారన్న వార్త పలు దేశాలకు

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

శనివారం, మే 30, 2026

# అమెరికా, ఇరాన్ మధ్య మహా ఒప్పందం ఖరారు!

ఊరట కలిగిస్తోంది. ఈ 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందంలో హర్మూజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలు సజావుగా జరగాలని పేర్కొన్నారు. అంటే, ఈ ఒప్పందం కుదిరితే, ఈ కీలకమైన జలమార్గం ద్వారా వెళ్లే నౌకలపై ఇరాన్ టోల్ వసూలు చేసే అవకాశం ఉండదు. హర్మూజ్ జలసంధిపై ఎవరూ హక్కులు పొందలేరని లేదా బెదిరించలేరని ఒక అమెరికా అధికారి తెలిపారు. దీంతో పాటు, ఇరాన్ 30 రోజుల్లోపు ఈ జలమార్గంలో పేల్చివేయడానికి ఫిక్స్ చేసిన అన్ని మైన్‌లను తొలగించాలి. తాజా ఒప్పందం ప్రకారం, ఇరాన్ చమురును విక్రయించడానికి వీలుగా అమెరికా కొన్ని ఆంక్షలను సడలించేందుకు సిద్ధంగా ఉంది. ఒప్పందంలో ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకూడదనే కండీషన్ కూడా ఉంటుంది. కాల్పుల విరమణ సమయంలో, ఇరాన్ సుసంపన్న యురేనియంను ఎలా వెలికితీయాలనే దానిపై ఇరుపక్షాలు చర్చించి నిర్ణయిస్తాయి. దీంతో పాటు, ఇరాన్‌కు సంబంధించి విదేశాల్లో ఫ్రీజ్ చేసిన డబ్బును విడుదల చేయాలని కండీషన్ పెట్టారు.



**దాడులు చేస్తూ ఆత్మరక్షణ అంటున్న అమెరికా**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత పెంచుతూ, అమెరికా సైన్యం బుధవారం అర్ధరాత్రి మెరుపు దాడులు నిర్వహించింది. హర్మూజ్ జలసంధి సమీపంలో అమెరికా దళాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ప్రయోగించిన 4నాలుగు వన్‌వే అటాక్ డ్రోన్లను అమెరికా సెంట్రల్ కమాండ్ దళాలు గాలిలోనే అడ్డుకుని విజయవంతంగా ధ్వంసం చేశాయి. దీనికి కొనసాగింపుగా, అంతర్జాతీయంగా తీవ్ర సంచలనం సృష్టిస్తూ.. బందర్ అబ్బాస్ నౌకాశ్రయం సమీపంలోని ఇరాన్ నియంత్రణ కేంద్రమే లక్ష్యంగా అమెరికా క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ వ్యూహాత్మక గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌పై జరిగిన దాడి కారణంగా ఇరాన్ ప్రయోగించాలనుకున్న ఐదో డ్రోన్ చర్యను కూడా అమెరికా సమర్థవంతంగా అడ్డుకుందని తెలుస్తోంది.

# తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్ మే 30, ( వాయిస్ టుడే) : ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని గుర్తు చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా వరి కొనుగోళ్లు జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు.రైతులను ఆదుకుంటామంటూ బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో నాటకీయ నిరసనలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల విధానం ప్రకారమే తాము ధాన్యాన్ని సేకరిస్తున్నామని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యాసంగి సీజన్ పంటలో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిందని, అందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇందులో కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని ముందే చెప్పిందని వెల్లడించారు. మిగిలిన అదనపు ధాన్యాన్ని రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వమే అప్పు చేసి మరి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు.ఈ యాసంగి పంటలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఇప్పటికే రూ.13,050 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక లారీలను, అలాగే ఇతర ఫ్యాక్టరీల్లో నడిచే భారీ వాహనాలను కూడా ధాన్యం సేకరణకు ఉపయోగించాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం వాహనాలను కేటాయించాలని ఆయా యాజమాన్యాలను కోరినట్లు తెలిపారు. అయితే, ప్రస్తుతం హమాలీల కొరత కొంత వేధిస్తోందని, బీహార్, బెంగాల్ రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులపైనే ఇందుకు ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోందని మంత్రి వివరించారు. ఈ ఇబ్బందులను కూడా అధిగమించి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.



# రాహుల్‌తో షర్మిల భేటీ

న్యూఢిల్లీ మే 30, ( వాయిస్ టుడే) : కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. కర్ణాటకలో త్వరలో రాజ్యసభ ఎన్నికలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో ఆమె పార్టీ అగ్రనాయకుడితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉన్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సీటును షర్మిల కోరుతున్నట్లు మీడియాలో ప్రచారం సాగుతోంది.వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన సమయంలో షర్మిలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాజ్యసభ సీటును హామీ ఇచ్చిందని తెలుస్తోంది. ఇప్పుడు కర్ణాటకలో రాజ్యసభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, ఏపీలో పార్టీని బలోపేతం చేయడానికి, రాజ్యసభలో కాంగ్రెస్ తరఫున ఏపీ గొంతును వినిపించడానికి తనకు రాజ్యసభ సీటును ఇవ్వాలని ఆమె కోరుతున్నారని తెలుస్తోంది.రాహుల్ గాంధీతో భేటీ అనంతరం షర్మిల కారులో వెళుతుండగా మీడియా పలకరించింది. ఈ సమావేశంలో ఎప్పటిలా సాధారణ సమీక్ష జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు చెప్పారు. రాహుల్ గాంధీతో భేటీలో షర్మిలతో పాటు ఆమె భర్త అనిల్ కుమార్ కూడా పాల్గొన్నారు తనను రాజ్యసభకు పంపించాలని వైఎస్ షర్మిల.. రాహుల్ గాంధీని కోరినట్లు తెలుస్తోంది. కర్ణాటక రాష్ట్రం నుంచి తనకు రాజ్యసభ సభ్యురాలిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. త్వరలోనే కర్ణాటకలో ఖాళీ కానున్న రాజ్యసభ సీట్లకు సంబంధించి.. ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో.. వైఎస్ షర్మిల.. రాహుల్ గాంధీతో భేటీ కావడం తీవ్ర ప్రాధాన్యం సంతరించుకుంది.గతంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీని స్థాపించిన వైఎస్ షర్మిల.. తెలంగాణలో 3 వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేశారు. ఆ తర్వాత తన వైఎస్సార్ తెలంగాణ పార్టీని.. కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. ఆ తర్వాత వైఎస్ షర్మిలకు.. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పగ్గాలను హస్తం పార్టీ హైకమాండ్ అప్పగించింది. అంతేకాకుండా ఆమెకు రాజ్యసభ సీటు ఇస్తామని కూడా అప్పట్లో హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆమె రాహుల్ గాంధీని కలవడం గమనార్హం.ప్రస్తుతం కర్ణాటక నుంచి ముగ్గురు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభకు ఎన్నిక కానున్నారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ షర్మిలకు రాజ్యసభ అవకాశం దక్కుతుందా అనే ప్రచారం జరుగుతోంది. కర్ణాటక లేదా ఢిల్లీ నుంచి.. వైఎస్ షర్మిలకు రాజ్యసభ దక్కే అవకాశాలు ఉన్నాయని హస్తం పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి



# ఎకరం ఏకంగా 237 కోట్లు..

హైదరాబాద్, మే 29, ( వాయిస్ టుడే) : రాయదుర్గం భూములు రికార్డ్ బ్రేక్ చేశాయి. రంగారెడ్డి జిల్లా రాయదుర్గంలో టీజీఐఐసీ భూములు వేలం వేశారు. ఎకరం భూమి రికార్డ్ స్థాయిలో 237 కోట్లు పలికింది. దక్షిణ భారత దేశంలోనే అల్ టైమ్ రికార్డ్ ఇది. సర్వే నంబర్ 83/1 లోని 6 ఎకరాల 29 గుంటల భూమికి వేలం నిర్వహించారు. మొత్తం వేలం విలువ రూ.1490 కోట్లు అని అధికారులు తెలిపారు. ఇక గతేడాది ఇదే ప్రాంతంలో ఎకరం భూమి ధర రూ.177 కోట్లు పలికింది. 7.67 ఎకరాల భూమి వేలం వేయగా ఈ రికార్డ్ ధర పలికింది. 7 ఎకరాలకు మొత్తం 1357.59 కోట్లు ఆదాయం ఆర్జించింది టిజిఐఐసి.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని రాయదుర్గంలో టిజిఐఐసి (తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ) భూములు వేలం వేశారు. టిజిఐఐసి నిర్ణయించిన కనీస ధర 139 కోట్ల రూపాయలు కాగా వేలం ముగిసే సమయానికి అది దాదాపు 237 కోట్లకు చేరింది.సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177 కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై-రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ , అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోని అత్యంత ఖరీదైన ప్రాంతాలతో పోల్చినా, హైదరాబాద్‌లోని ఈ ధర ఇప్పుడు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోనే టాప్ రేంజ్‌లో ఉంది.రాయదుర్గం ప్రాంతానికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. ఇక్కడి భూమి బంగారం కంటే ఎక్కువ విలువైనదిగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వేలం వేసిన 6 ఎకరాల స్థలం హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఓఆర్ఆర్ కు అత్యంత సమీపంలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో కోకాపేట నియోపోలిస్ లో ఎకరం రూ.100 కోట్లు దాటినప్పుడే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ, ఇప్పుడు రాయదుర్గం ఆ రికార్డును ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. ఈ ఒక్క వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్ అగ్రరాజ్యం అమెరికాతో పోటీ పడుతోందంటూ చర్చించుకుంటున్నారు. ఏదేమైనా, ఈ రికార్డు ధర హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్లిందనడంలో సందేహం లేదు.



## జూన్ 5 తరువాతే తెలంగాణకు నైరుతి రుతుపవనాలు

రుతుపవనాలు చేరుకోవాల్సి ఉంది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో జూన్ 5వ తేదీ నుంచి 10వ తేదీ మధ్య రావొచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో జులై, ఆగస్టు, సెప్టెంబరు నెలల వర్షాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు**

నైరుతి రుతుపవనాల ఆలస్యం అలా ఉండగా జూన్ నెలలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ అంచనా వేసింది. మధ్య, వాయువ్య, తూర్పు భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతాయని, కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా చాలా వరకు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ అన్నారు.

# కర్ణాటక సీఎంగా శివకుమార్

రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. టొయోటా క్వాలిస్ భారత్‌లో చాలా ప్రజాదరణ పొందిన SUV అని తెలిసిందే. ఇది 2000 సంవత్సరంలో లాంచ్ చేశారు. చేయబడింది మరియు ఈ వాహనమే భారతదేశంలో టొయోటాకు గుర్తింపు తెచ్చిన మొదటి పెద్ద SUVగా మారింది. ఆ సమయంలో దీని పోటీ టాటా సుమో మహీంద్రా బొలెరో వంటి వాహనాలు ఉన్నాయి. ప్రారంభంలో దీనికి అంతగా సక్సెస్ రాలేదు. కానీ క్రమంగా దీని స్ట్రాంగ్ బాడీ, అద్భుతమైన మైలేజ్, తక్కువ మెయింటెనెన్స్ కారణంగా ఇది ప్రజల మెప్పు పొందింది. పెద్ద కుటుంబాలు, టాక్సీ వ్యాపారంతో ముడిపడి ఉన్నవారు దీనిని ఎంతగానో ఇష్టపడేవారు. లాంచ్ అయిన తొలి సంవత్సరంలోనే ఈ వాఖం 21 వేల కంటే ఎక్కువ యూనిట్లు విక్రయించింది. 5 ఏళ్లలో 1.4 లక్షలకు పైగా యూనిట్లు అమ్ముడయ్యాయి. ఆ తర్వాత టొయోటా కంపెనీ ఈ కారు ఉత్పత్తి, విక్రయాలను నిలిపివేసింది.

**ఎవరీ డీకే శివకుమార్**

డీకే శివకుమార్ కర్ణాటక కాంగ్రెస్‌లో పవర్‌ఫుల్ లీడర్. పార్టీలో ఆయనను 'ట్రబుల్ షూటర్'గా, కష్టకాలంలో పరిస్థితులను చక్కదిద్దే నేతగా పేరు తెచ్చుకున్నారు. ఆయన చాలా చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు. త్వరలో కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. డీకే శివకుమార్ 1989లో మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. అప్పటి నుండి కర్ణాటక రాజకీయాల్లో ఆయన పట్టు సాధిస్తూ వచ్చారు. ఆయన పలుమార్లు కనకపుర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు పలువురు ముఖ్యమంత్రుల కేబినెట్‌లో మంత్రిగా సేవలు అందించారు. గత ఎన్నికల్లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడంతో కీలకపాత్ర పోషించారు

## సొంతంగా సెక్స్ వర్కర్లుగా మారడం నేరం కాదు

మీడియాకు హెచ్చరికలు జారీ చేసింది. స్వచ్ఛందంగా ఈ వృత్తిలో ఉన్నవారిని వదిలిపెట్టి.. మహిళలు, మైనర్లను బలవంతంగా అక్రమ రవాణా చేసే మాఫియాపై మాత్రమే కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేసింది. సెక్స్ వర్కర్లకు ఇతర వ్యక్తుల తరహాలోనే సమాన చట్టపరమైన రక్షణ కల్పించడంలో భాగంగా సుప్రీంకోర్టు ఒక కీలక నిర్ణయం తీసుకుంది. నివాస ధృవీకరణ పత్రాలు (అడ్రస్ ప్రూఫ్) లేకపోయినప్పటికీ, సెక్స్ వర్కర్లందరికీ తక్షణమే ఆధార్ కార్డులను జారీ చేయాలని యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా ను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీని ద్వారా వారికి సామాజిక భద్రతతో పాటు ఇతర వ్యక్తుల తరహాలోనే ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు పొందే అవకాశం లభిస్తుందని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది.

**తీర్పులపై హైకోర్టులకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు..**

హైకోర్టులలో విచారణలు పూర్తయిన తర్వాత తీర్పుల ప్రకటనలో జరుగుతున్న ఆలస్యాన్ని (తీర్పు రిజర్వ్) నివారించడమే లక్ష్యంగా సుప్రీంకోర్టు శుక్రవారం కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది. తీర్పుల ప్రకటనలో ఆలస్యం కావడం వల్ల పిటిషనర్లకు చాలా నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన విషయాలలో సకాలంలో తీర్పులు ఇవ్వాల్సిన అవసరాన్ని ప్రధాన న్యాయమూర్తి (జజీ×) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. రిజర్వ్ చేసిన తీర్పులను సాధారణంగా 3 నెలల లోపే వెల్లడించాలని ఆదేశించింది. బెయిల్ విషయాలలో ఆర్డర్లను అదే రోజు ప్రకటించడానికి ప్రయత్నాలు జరగాలని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఒకవేళ తీర్పు ఉత్తర్వులను రిజర్వ్ చేసినట్లయితే, వాటిని మరుసటి రోజుకల్లా డెలివరీ చేసి, సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది.

# తెలంగాణ వరికి కేంద్రం బ్రేక్

5 లక్షల ఎకరాల చొప్పున వరిని తగ్గించాలని కేంద్రం మార్గదర్శకాలు జారీ చేసిందిరాష్ట్రంలో ఒకవైపు వరి నిల్వలు పేరుకుపోతుంటే, మరోవైపు పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల కొరత తీవ్రంగా వేధిస్తోంది. మన అవసరాలకు సరిపడా ఇవి ఇక్కడ ఉత్పత్తి కాకపోవడంతో మహారాష్ట్ర, కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. అందుకే వరిని తగ్గించి, ఆ భూముల్లో ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు , వాణిజ్య పంటలు వేయడం ద్వారా రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించవచ్చని కేంద్రం సూచిస్తోంది. దశాబ్దాలుగా వరి సాగుకే అలవాటు పడిన రైతులకు ఇది పెద్ద పరీక్షగా మారనుంది. వరి పంటకు ఉన్న మార్కెటింగ్ సౌకర్యం, నీటి లభ్యత ఇతర పంటలకు ఉంటుందా? అన్నది రైతుల ప్రధాన సందేహం. కేవలం ఆదేశాలతోనే వరి సాగు తగ్గదని, ప్రత్యామ్నాయ పంటలకు గ్యారెంటీ ధర స కొనుగోలు భరోసా కల్పిస్తేనే ఈ లక్ష్యం సాధ్యమవుతుందని వ్యవసాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. కేంద్రం నిర్దేశించిన ఈ భారీ టార్గెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. వరి తగ్గించి ఇతర పంటల వైపు రైతులను మళ్లించడం వల్ల మార్కెట్‌లో సమతుల్యత వస్తుందని ప్రభుత్వం భావిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులను ఒప్పించడం అంత సులభం కాకపోవచ్చు. ఏదేమైనా, తెలంగాణ వ్యవసాయం ఇప్పుడు వరి నీడ నుంచి బయటకు వచ్చి వాణిజ్య బాట పట్టాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది.

# జైలుకు బండి భగీరథ్ తరలింపు

హైదరాబాద్, మే 30, ( వాయిస్ టుడే) : మైనర్ బాలికను లైంగికంగా వేధించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారు బండి భగీరథ్ పోలీసు కస్టడీ ముగిసింది. భగీరథ్ ను పోలీసులు మూడు రోజుల పాటు విచారించారు. విచారణ ముగియడంతో భగీరథ్ ను పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. అనంతరం కోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి జైలుకు తరలించారు.ఈ కేసు ప్రత్యేక విచారణాధికారి, కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో పోలీసులు భగీరథ్ ను విచారించారు. సీన్ రీకన్స్ట్రక్షన్ చేసేందుకు మొయినాబాద్ ఫామ్ హౌస్ కు కూడా ఆయనను తీసుకెళ్లారు. డిసెంబర్ 31న బాధితురాలిని భగీరథ్ తన స్నేహితులతో కలిసి ఫామ్ హౌస్ కి తీసుకెళ్లి అఘాయిత్యం చేసినట్టు ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అయితే పోలీసు విచారణలో పలు ప్రశ్నలకు భగీరథ్ సమాధానాలు చెప్పకుండా మౌనంగా ఉన్నట్టు సమాచారం.

# ముద్దం నరసింహ స్వామికి 'గౌతమ బుద్ధ సేవారత్న' అవార్డు



హైదరాబాద్ (వాయిస్ టుడే): ఏఐ పుస్తకాల రచయిత, ప్రముఖ జర్నలిస్టు ముద్దం నరసింహ స్వామికి ప్రతిష్టాత్మక 'గౌతమ బుద్ధ సేవారత్న అవార్డు' ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరిగిన ఎవీదీవీఔూ 5వ వార్షికోత్సవ వేడుకల్లో ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, గోపా అధ్యక్షుడు బండి సాయన్న తదితర ప్రముఖులు హాజరయ్యారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ మీడియా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, సమాజానికి తనవంతు సహకారం అందిస్తున్నందుకు ముద్దం నరసింహ స్వామిని వేదికపై ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎవీదీవీఔూ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మీడియా, సాంకేతిక రంగాల్లో ముద్దం నరసింహ స్వామి చేస్తున్న సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. సమాజంలో సానుకూల మార్పు కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.



## కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 29(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమింపబడిన నేపథ్యంలో హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకులు సన్నాహక సమావేశాన్ని స్థానిక హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలకు సంబంధించి స్థానిక నాయకులకు పలు సలహాలు సూచనలు తెలియజేయడంతో పాటు గ్రామ కమిటీలు మరియు మండల కమిటీలు బలోపేతం చేయాలని అదేవిధంగా కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో చేపట్టబోయే సర్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం పై అవగాహన సదస్సు సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ఓట్ల తొలగింపు జరగకుండా చూడాలని నకిలీ ఓట్లను తొలగించే విధంగా బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని, అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి తెలియజేశారు..అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీలను ప్రజాక్షేత్రంలోకి బలంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ మరియు మున్సిపల్ చైర్మన్ సుహాసిని, వైస్ చైర్మన్ అంజలి తో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సభ జూనియర్ కాలేజీలో ప్రవేశాలకు ఆహ్వానం

సికింద్రాబాద్, మే 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో గల దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా సభ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్‌లో 2026-27 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. విద్యార్థినుల కోసం ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సిఈసి, ఎసిఈ కోర్సులతో పాటు యమ్ఎల్టి, ఎంపిహెచ్డబ్ల్యు, ఫిజియోథెరపీ వంటి వొకేషనల్ కోర్సులను అందుబాటులో ఉంచినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. చదువుతో పాటు విద్యార్థినుల భవిష్యత్ కెరీర్‌ను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెస్ ఆఫీస్, టాలీ, ఏఐ టూల్స్ వంటి ఆధునిక స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్‌లోని ఇతర ప్రైవేట్ కళాశాలలతో పోలిస్తే తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని యాజమాన్యం వెల్లడించింది. అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 9493582522, 9959151802 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థులకు పలు సౌకర్యాలు అందించాలి

### బిజెపి నాయకులు డిమాండ్



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులో రాయితీలు కల్పించాలి :- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు, యూనిఫార్మ్ బుక్స్ సమయానికి అందించాలని, ఉప్పల్ బీజేపీ సీనియర్ నాయకులు ఉప్పల్ వీజూ ని కలిశారు. ప్రవేట్ పాఠశాల యాజమాన్యంలు తక్కువ ఫీజులు వసూలు చేయాలని, విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని అన్నివిధాలుగా విద్యార్థుల తల్లిదండ్రులకు సహకరించాలని వీజూ రామారావు నాయక్ దృష్టికి తీసుకువెళ్లడం జరింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిజెపి నాయకులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ ,రావుల బాలకృష్ణ గౌడ్ ,రెడ్డిగారి దేవేందర్ రెడ్డి,సింగారం కార్తీక్, బోరంపేట మురళి క్రిష్ణ మామిళ్ల హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పనులు చేయడమే తమ వంతు కర్తవ్యం

### ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- దాతరపల్లి గ్రామంలో కల్వర్టు నిర్మాణానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలోని గొల్లగుడిసెల మెయిన్ రోడ్‌పై నిర్మించనున్న కల్వర్టు పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఈ కల్వర్టు నిర్మాణంతో రాకపోకలకు ఎంతో సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వర్షాకాలంలో గొల్లగుడిసెల మెయిన్ రోడ్‌పై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కల్వర్టు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, తాగునీటి సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను మరువం.. అమరుల కుటుంబాలకు అండగా సర్కార్

**రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

**మోత్కూర్ లో మహిళ కమీషన్ సభ్యులు శంకరమ్మ, శ్వేతలకు ఆత్మీయ సన్మానం**

**హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలు మరువమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళ కమీషన్ సభ్యులు ఎన్నికైన కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేతలకు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు,ముఖ్య అతిధిగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధిస్తే యువతకు ఉద్యోగాలు రావడంతో పాటు తెలంగాణలోని అన్ని వర్గాలకు ప్రజలకు మేలు జరుగుతుందని భావించి అనేక మంది స్వరాష్ట్రం కోసం ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో వీర నారి చాకలి అయిలమ్మ, మలి దశ తెలంగాణ ఉద్యమంలో అమరుడు శ్రీకాంత చారీ ప్రాణాలు త్యాగం చేశారని మంత్రి గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాడితే తెలంగాణ రాష్టంలో అమరులైన వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని మంత్రి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గద్దర్, అందెశ్రీ తో పాటు పలువురికి ప్రభుత్వం పారితోషకం అందించినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ కడుపు కోత తీర్చాలని శంకరమ్మ కి మహిళ కమీషన్ సభ్యురాలిగా నియమించడంతో పాటు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవరించిన చాకలి అయిలమ్మ వారసురాలు శ్వేత ని మహిళ కమీషన్ సభ్యులుగా ప్రభుత్వం నియమించిందని మంత్రి అడ్లూరి తెలిపారు. కొత్తగా మహిళ కమీషన్ సభ్యులుగా ఎన్నికైన ఇద్దరు రాష్ట్రంలోని మహిళల సమస్యల పరిష్కరానికి కృషి చేయాలని మంత్రి అడ్లూరి కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాటలను నిలబెట్టుకోవడానికి ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు బీసీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యాను అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నారని



మంత్రి అన్నారు. పేద విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం దృషిలో పెట్టుకొని నాణ్యమైన విద్యాను అందించడంతో పాటు పౌష్టిక ఆహారం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. సర్కార్ విద్యాను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలని మంత్రి అడ్లూరి పిలుపునిచ్చారు.



## దూలపల్లి శ్రీ చైతన్య స్కూల్ తరలింపు నిలిపివేయండి

### మండల విద్యాశాఖ అధికారికి తల్లిదండ్రుల వినతి

కుత్బుల్లాపూర్ మే 29(వాయిస్ టుడే): తల్లిదండ్రులను విద్యార్థులు మోసం చేస్తూ గుట్టు చప్పుడు కాకుండా శ్రీ చైతన్య స్కూల్ దూలపల్లి బిచాన ఎత్తేసింది. విద్యార్థులకు తల్లిదండ్రులకు చెప్పకుండా స్కూల్ క్లోజ్ చేశారు. విద్యాశాఖకు క్లోజింగ్ లెటర్ ఇవ్వకుండా శ్రీ చైతన్య యాజమాన్యం షిఫ్టింగ్ చేస్తుందని తల్లిదండ్రులు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం దూలపల్లి శ్రీ చైతన్య తల్లిదండ్రులను విద్యార్థులను మోసం చేశారంటూ మండల విద్యాధికారిని కృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విద్యా సంవత్సరం స్కూల్ పుస్తకాలు, ఫీజులు కట్టించుకొని ఎలాంటి సమాచారం లేకుండా స్కూల్ తరలించేందుకు యాజమాన్యం పూనుకుందని విద్యాశాఖ అధికారి వివరించారు. ఇట్టి స్కూల్ తరలింపును నిలిపివేసి తమ పిల్లలకు న్యాయం చేయాలని బాధిత తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

తల్లిదండ్రులకు చెప్పకుండా స్కూల్ క్లోజ్ క్లోజ్ చేస్తూ విద్యాశాఖకు మూసివేతకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రాతపూర్వకంగా విద్యాశాఖకు సమాచారం ఇవ్వకుండా స్కూలు మూసి వేస్తున్నామని శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన దూలపల్లి శ్రీ చైతన్య స్కూల్ మూసివేశారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు దుండిగల్ విద్యాధికారికి మొరపెట్టుకున్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ... ఫీజులు కట్టించుకున్నారు, బుక్స్ కొనిచ్చారు, తీరా చూస్తే బోర్డు శ్రీ చైతన్య యాజమాన్యం తిప్పేసింది. విద్యార్థులకు దగ్గర అయితుందనే ఉద్దేశంతో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకున్న తర్వాత అకస్మాత్తుగా ఈ విషయం బయటపడటంతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. స్కూల్ తరలింపుకు అనుమతి లేదు-ఎంఈఓ కృష్ణ ... దూలపల్లి లో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య హై స్కూల్ తరలింపుకు ఎలాంటి అనుమతి ఇవ్వలేదని దుండిగల్ విద్యాశాఖ అధికారి కృష్ణ తెలిపారు. విద్యార్థులకు న్యాయం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యాశాఖకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న స్కూళ్లపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్కూలు తరలింపుపై అనుమతి లేకపోవడంతో యాజమాన్యం మూసివేతపై తమ దృష్టికి వచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల నాగరాజు, పోశెట్టి శ్రీనివాస్, రాజేందర్, వెంకట్ తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## గండిమైసమ్మ చౌరస్తా పార్టీ కార్యాలయంలో బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం

కుత్బుల్లాపూర్ మే 29(వాయిస్ టుడే ): కార్యక్రమ ఇంచార్జ్ గా మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బీజేపీ ఇంచార్జ్ నందనం దివాకర్ పాల్గొని పార్టీ వివిధ కార్యక్రమాలపై భవిష్యత్తు లో పార్టీ విడివిధానాలు గురించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ , జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబెర్ ఏ మల్లేష్ యాదవ్ , సీనియర్ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి ఏ శ్రీశైలం యాదవ్ , ప్రభాకర్ రెడ్డి , ఎం జంగారెడ్డి,ఆకుల మల్లేష్ , సదానందం ,ఆకుల విజయ్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి తురాయి భానుగౌడ్,నామాల శ్రీకాంత్,ఎం వెంకటేష్ నాయక్,కొమ్ము ప్రశాంత్,లక్ష్మారెడ్డి,తలారి రాజ్ కుమార్, క్యాసారం రాజు,ఆకుల యశ్వంత్, నవీన్ కుమార్, చిన్న ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ప్రజా సమస్యల పై పోరాటానికి, ప్రధాని నరేంద్ర మోడీ పాలన నచ్చి ఇంచార్జ్ దివాకర్ సమక్షంలో నిత్యం సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ యాక్టీవ్ యువ నాయకుడు సిహెచ్ శ్రీకాంత్ బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.



## మంచినీటి సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి: ఆకుల సతీష్

కుత్బుల్లాపూర్ మే 29(వాయిస్ టుడే): నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి గ్రామంలోని సాయి నగర్‌లో గత పది రోజులుగా సంపు మోటర్ రిపేరింగ్ చేయించకపోవడంతో కాలనీ ప్రజలకు మంచినీటి సరఫరా నిలిచిపోయిన సమస్యను స్థానిక ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ప్రగతి నగర్ మేనేజర్ మరియు రిపేరింగ్‌కు వెళ్లిన మోటార్లను తక్షణమే మరమ్మతులు చేయించి ప్రజలకు తాగునీరు అందించాల్సిన అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశాం. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, జీఎం మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను ఈరోజే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఒకవేళ సమస్య పూర్తిగా పరిష్కారం కాకపోతే, ఆదివారం వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్ల రాజు, శ్రీనివాస్ చారి, రవీంద్ర చారి, రఘునాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు — VOICE OF PRAJALU — ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
శనివారం 30 మే 2026

# రేండ్ల రాజేశ్‌కు ప్రతిష్టాత్మక ఎన్.టి.ఆర్. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

### తెలంగాణ ఉద్యమ యోధుడికి విశిష్ట గౌరవం



హైదరాబాద్, మే 30 (వాయిస్ టుడే) : తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సహకార పరపతి సంఘం లిమిటెడ్ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమ యోధుడు, ఉద్యోగుల సంక్షేమానికి అంకితభావంతో సేవలందిస్తున్న ప్రముఖ నాయకుడు రేండ్ల రాజేశ్‌కు ప్రతిష్టాత్మకమైన ఎన్.టి.ఆర్. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు లభించడం పట్ల సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గౌరవం కేవలం వ్యక్తిగత విజయానికి ప్రతీక మాత్రమే కాకుండా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సమాజానికి, సహకార స్ఫూర్తిని విశ్వసించిన ప్రతి సభ్యునికి, ప్రజాసేవను జీవిత ధ్యేయంగా భావించిన ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నారు.

**సేవకు లభించిన విశిష్ట గుర్తింపు**

రేండ్ల రాజేశ్ జీవితం సేవ, నిబద్ధత, నాయకత్వం మరియు సామాజిక బాధ్యతలకు ప్రతీకగా నిలిచింది. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సహకార సంఘాల బలోపేతం, తెలంగాణ ఉద్యమం, చారిత్రక వారసత్వ పరిరక్షణ వంటి అనేక రంగాల్లో ఆయన అందించిన సేవలు విశేషమైనవి. దశాబ్దాలుగా సమాజానికి, ఉద్యోగులకు, తెలంగాణ అభ్యున్నతికి అంకితమైన ఆయన సేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది.

**సహకార సంఘ అభివృద్ధికి సమర్థ నాయకత్వం**

తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సహకార పరపతి సంఘం లిమిటెడ్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తరువాత సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి, సభ్యుల ప్రయోజనాలను విస్తరించడానికి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారు. ఆయన నాయకత్వంలో డిపాజిట్ సమీకరణ కార్యక్రమాలు విజయవంతమయ్యాయి. సంఘం ఆర్థిక స్థితి మరింత పటిష్టమైంది. సభ్యులకు తక్కువ వడ్డీ రుణాల అందుబాటు విస్తరించబడింది. కొత్త సభ్యత్వాల నమోదు ద్వారా సంఘం బలోపేతం చేయబడింది. బాహ్య రుణాలపై ఆధారపడకుండా స్వావలంబన దిశగా సంఘాన్ని నడిపించారు. పారదర్శకత, జవాబుదారీతనం, సభ్యుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని పరిపాలన కొనసాగించడం ద్వారా సభ్యుల విశ్వాసాన్ని మరింతగా సంపాదించుకున్నారు.

**తెలంగాణ ఉద్యమంలో విశేష పాత్ర**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో రేండ్ల రాజేశ్ కీలక పాత్ర పోషించారు. ఉద్యమ కాలంలో ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం చేశారు. వివిధ బాధ్యతాయుత పదవుల్లో నాయకత్వం వహిస్తూ ఉద్యమానికి బలమైన మద్దతు అందించారు. తెలంగాణ సచివాలయంలో కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ విధి నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరిని ప్రదర్శించారు. ఉద్యమ స్ఫూర్తిని ఉద్యోగుల్లో నింపుతూ ఐక్యతకు ప్రతీకగా నిలిచారు.

**తెలంగాణ చరిత్ర పరిరక్షణలో కృషి**

తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో కూడా రేండ్ల రాజేశ్ పాత్ర విశేషమైనది. బొమ్మలమ్మ గుట్టలోని కుర్క్యాల శాసనానికి తగిన గుర్తింపు లభించేలా కృషి చేయడం, ఆ చారిత్రక సంపదను ప్రజల దృష్టికి తీసుకురావడం, భావితరాలకు తెలంగాణ చరిత్రను అందించడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమైనది. తెలంగాణ చరిత్ర, సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

**ఉపాధ్యాయునిగా ప్రారంభమైన సేవా ప్రస్థానం**

ఉపాధ్యాయునిగా తన ప్రజాసేవా ప్రయాణాన్ని ప్రారంభించిన రేండ్ల రాజేశ్ విద్యా రంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి వారి హక్కుల సాధన కోసం పోరాడారు. సంక్షేమ కార్యక్రమాలకు అండగా నిలిచారు. యువ ఉపాధ్యాయులకు మార్గదర్శకుడిగా, స్ఫూర్తిదాయక నాయకుడిగా గుర్తింపు పొందారు.

**వ్యక్తిత్వమే ఆయన అసలు సంపద**

అజాతశత్రుత్వం, నిరాడంబరత, సేవాభావం ఆయన వ్యక్తిత్వానికి మూల స్తంభాలుగా నిలిచాయి. పదవిలో ఉన్నా వినయాన్ని కోల్పోని నాయకుడిగా, అధికారం ఉన్నా అహంకారానికి దూరంగా నిలిచిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. సహోద్యోగులు, సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషుల ప్రేమాభిమానాలను సంపాదించిన మానవతావాదిగా ఆయన అందరికీ ఆదర్శప్రాయులని సభ్యులు పేర్కొన్నారు.

**అభినందనలు వెల్లువ**

ఎన్.టి.ఆర్. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు రేండ్ల రాజేశ్ జీవితకాల సేవలకు లభించిన అత్యున్నత గౌరవాలలో ఒకటిగా భావిస్తున్నారు. ఈ అవార్డు ఆయన సాధించిన విజయాలకు మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే ఆయన సేవా ప్రస్థానానికి గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయన మరెన్నో విజయ శిఖరాలను అధిరోహిస్తూ ఆరోగ్యంగా, ఆనందంగా, సమాజ సేవలో మరింత కీర్తిని సంతరించుకోవాలని సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు అభిమానులు ఆకాంక్షించారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు

### తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ...

సికింద్రాబాద్, మే 29 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో కీలక అడుగు వేసిందని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వంద రోజుల వ్యవధిలో బకాయిల చెల్లింపులకు శ్రీకారం చుట్టడం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, మంత్రి మండలికి, చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావుకు, సహకరించిన అధికారులకు తెలంగాణ ఉద్యోగ జేఏసీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సహకరించిన అధికార యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, "మొదటి విడతగా రూ.2000 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, మిగిలిన రూ.4000 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేస్తుందనే పూర్తి నమ్మకం ఉందన్నారు. ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోంది" అని పేర్కొన్నారు.



# అమెరికాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న 'మీట్ & గ్రీట్' కార్యక్రమం విజయవంతం

### టీటీజీఏ ఆధ్వర్యంలో ఘన సన్మానం

### తెలంగాణ సమస్యలు, రాజ్యాధికార పోరాటంపై సుదీర్ఘ చర్చ

హార్మోనీ డిస్ట్రిక్ట్ (అమెరికా), మే 30 (వాయిస్ టుడే) : తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అమెరికా పర్యటనలో భాగంగా గురువారం హార్మోనీ డిస్ట్రిక్ట్‌లో తెలుగు తెలంగాణ గ్లోబల్ అసోసియేషన్ (TTGA) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ఙ గ్రీట్' కార్యక్రమానికి ప్రవాస తెలంగాణవాసుల నుంచి విశేష స్పందన లభించింది. అమెరికాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన తెలంగాణ వాసులు తీన్మార్ మల్లన్నకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ప్రవాస ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు.

ప్రస్తుతం తెలంగాణ సమాజం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, బీసీల రాజకీయ వెనుకబాటుతనం, అగ్రవర్ణాల ఆధిపత్య రాజకీయాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి ప్రత్యామ్నాయంగా బీసీ రాజ్య స్థాపనే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్నారై సంక్షేమం కోసం ప్రత్యేక విధానం అవసరమని పేర్కొంటూ, విదేశాల్లో ఉన్న తెలంగాణ ప్రజల సమస్యలను ప్రభుత్వం మరింత ప్రాధాన్యంతో చూడాల్సిన అవసరం ఉందన్నారు.

మల్లన్న ప్రసంగానికి ప్రభావితులైన ఎన్నారైలు తెలంగాణ రాజ్యాధికార పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తెలంగాణ భవిష్యత్తు కోసం తమవంతు సూచనలు, సలహాలను ఆయనతో పంచుకున్నారు. అమెరికా పర్యటనకు తొలిసారిగా విచ్చేసిన తీన్మార్ మల్లన్నను టీటీజీఏ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం ముగింపులో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ, భారీ స్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీటీజీఏ నిర్వాహకులు, ప్రతినిధులు మరియు హాజరైన తెలంగాణ వాసులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీజీఏ ముఖ్య నిర్వాహకులు, సభ్యులు, ప్రవాస తెలంగాణ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గృహ హింస, బాలల వేధింపుల వంటి చట్టవ్యతిరేక చర్యలను సహించేది లేదు

### సిపి బి. సుమతి హెచ్చరిక...

### షీ టీమ్స్ 'సంస్కార్' కౌన్సెలింగ్...



సికింద్రాబాద్, మే29 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళలు, పిల్లల భద్రతకు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, వారిపై వేధింపులు, గృహ హింస, బాలల వేధింపుల వంటి చట్టవ్యతిరేక చర్యలను ఏమాత్రం సహించేది లేదని కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) బి. సుమతి చేశారు. మహిళలు, పిల్లలపై నేరాలకు పాల్పడి షీ టీమ్స్ కు చిక్కిన నిందితులకు ప్రవర్తనా విధానంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా 'మనోజాగృతి' సంస్థ సహకారంతో శుక్రవారం మల్కాజ్‌గిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో "సంస్కార్ మెగా కౌన్సెలింగ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ బి. సుమతి మాట్లాడుతూ, షీ టీమ్స్ ప్రాథమిక ఉద్దేశం కేవలం చట్టాన్ని అమలు చేయడం మాత్రమే కాదని, తప్పు చేసిన వారు తమ పొరపాట్లను తెలుసుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా మారే అవకాశం కల్పించడమనీ పేర్కొన్నారు. పోలీస్ రికార్డుల్లో పేరు నమోదైతే భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోక ముందే కౌన్సెలింగ్ ద్వారా ప్రవర్తన మార్చుకోవాలని యువతకు, తొలిసారి తప్పు చేసిన వారికి హితవు పలికారు. ప్రగతిశీల సమాజంలో మహిళలకు సమాన గౌరవం, రక్షణ దక్కాలని ఆమె ఆకాంక్షించారు.

**షీ టీమ్స్ గణాంకాల ప్రకారం యువతే లక్ష్యంగా వేధింపులు**

ఈ ఏడాది జనవరి 1 నుండి మే 18 (01.01.2026 నుండి 18.05.2026) వరకు మల్కాజ్‌గిరి, ఉప్పల్, ఎల్బీనగర్ జోన్ల పరిధిలో షీ టీమ్స్ సాధించిన పురోగతి వివరాలను సీపీ వెల్లడించారు:

నమోదైన కేసులు: 61 ఎఫ్ఐఆర్‌లు (FIRs), 236 పెట్టీ కేసులు నమోదయ్యాయి.
పట్టుబడిన నిందితులు: మొత్తం 760 మందిని షీ టీమ్స్ అదుపులోకి తీసుకున్నాయి.
వయోపరిమితి విశ్లేషణ: పట్టుబడిన వారిలో 137 మంది మైనర్లు ఉన్నారు.
24 ఏళ్ల లోపు వయసున్న మేజర్ నిందితులు 384 మంది, ఉన్నారు.
50 ఏళ్లు పైబడిన వారు 11 మంది ఉన్నారు.

యువత, మైనర్లలో ఇటువంటి ధోరణి పెరగడం పట్ల ఆందోళన వ్యక్తం చేసిన సీపీ, వారికి తగిన అవగాహన, మానసిక కౌన్సెలింగ్ అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిందితుల్లో దీర్ఘకాలిక ప్రవర్తనా మార్పు కోసం భవిష్యత్తులోనూ ఫాలో-అప్ కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహిస్తామని, అవసరమైన చోట 'చేంజ్ మెంటార్స్'ను నియమిస్తామని తెలిపారు.

**విస్తృతంగా అవగాహన సదస్సులు**

మహిళల భద్రత, సైబర్ సేఫ్టీ, పోక్సో (ూాజూూ) చట్టం, సామాజిక బాధ్యత, సోషల్ మీడియాను సురక్షితంగా ఉపయోగించడంపై షీ టీమ్స్ నిరంతరం శ్రమిస్తున్నాయని సీపీ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 406 విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాలలో అవగాహన సదస్సులు నిర్వహించి, 53,000 మందికి పైగా పౌరులను, చైతన్య పరిచినట్లు వివరించారు.

**మానసిక మార్పు, చట్టాలపై అవగాహన**

ఈ మెగా కౌన్సెలింగ్ ప్రోగ్రామ్‌లో ప్రముఖ సైకాలజిస్ట్, మనోజాగృతి సంస్థ అధినేత్రి గీతా చల్లా, ఆమె బృందం నిందితులకు ప్రవర్తనా పరివర్తన, ఎమోషనల్ అవేర్‌నెస్, ఆత్మనియంత్రణపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. లీగల్ అడ్వైజర్ కృష్ణమోహన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చంద్రశేఖర్ తదితర న్యాయ నిపుణులు భారతీయ న్యాయ సంహిత (దీచీూ), పోక్సో చట్టం, ఐటీ యాక్ట్ పరిధిలోని కఠినమైన శిక్షలు, చట్టపరమైన పరిణామాలను నిందితులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ డీసీపీ డాక్టర్ బి. అనురాధ, మహిళా భద్రత డీసీపీ టి. ఉషా రాణి, అడిషనల్ డీసీపీ బి. కోటేశ్వర్ రావు, షీ టీమ్స్ ఏసీపీ పి. వెంకటేశ్వర్లు, పలువురు ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది, నిందితులు వారి తల్లిదండ్రులతో కలిసి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

### తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్, మే 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాజీమంత్రి, బిఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం లో ఏ ఒక్క రోజు కూడా ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిరోజు నీటికోసం ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. నల్లాలకు నీరు రావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తే నీటి కొరత ఉందని అధికారులు సమాధానం చెబుతున్నారని ధ్వజమెత్తారు. నల్లాలకు లేని నీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. ఒక్కో నీటి ట్యాంకర్ ను 4 వేల నుండి 5 వేల రూపాయల వరకు అమ్ముతూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. అరకొర నీటి సరఫరా చేసినా అవి కూడా మురికిమయం గా ఉంటున్నాయని తెలిపారు. ప్రజలకు కనీస అవసరమైన నీటి సమస్యను తీర్చలేని అసమర్థ ప్రభుత్వం ఉండటం బాధాకరం అన్నారు. జూన్ 5 వ తేదీలోగా గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలో త్రాగునీటి సమస్యను పరిష్కరించకుంటే జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించకుండానే హడావుడిగా జిహెచ్ఎంసి ని మూడు కార్పొరేషన్ లుగా విభజించారని విమర్శించారు. పూర్తిస్థాయిలో అధికారులు, సిబ్బంది లేకుండా పరిపాలన ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం చేపట్టిన చర్యలతో అటు అధికారులు, ఇటు ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం (ూ×=) పై దేశ వ్యాప్తంగా పలు విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించడం కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు నియోజకవర్గాల వారిగా సమావేశాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఎస్ఐఆర్ కార్యక్రమంలో మీ పేరు జాబితా నుండి తొలగింపు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంటుందని అన్నారు. ఎన్నికల రోజు తమ పేరు ఓటరు జాబితాలో లేదని ఆందోళన చెందితే అప్పుడు ఫలితం ఉండదన్నారు. జూన్ నెల నుండి ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహణ కోసం సమర్థులైన, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సిబ్బందిని నియమించాలని కోరారు. గతంలో జిహెచ్ఎంసి స్వీపర్లు, యాప్ డౌన్ లోడ్, వివరాల నమోదు పై అవగాహన లేని వారిని నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో అమీర్ పేట. మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, మోండా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు అశోక్ యాదవ్, కొండాపురం మహేష్ యాదవ్, కూతురు నర్సింహా, అరుణ్ గౌడ్, దేశపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్ల హామీతో సెంట్రింగ్ కార్మికుల సమ్మె విరమణ

## న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటం




సికింద్రాబాద్, మే 29 (వాయిస్ టుడే ప్రతినిధి): బిల్డర్స్ అసోసియేషన్ ఇచ్చిన హామీ మేరకు సెంట్రింగ్ కార్మికులు తమ సమ్మెను విరమిస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.కృష్ణ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రేటర్ హైదరాబాద్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు పి. కృష్ణ, చైర్మన్ ఎస్. పరశురాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా ఆకుల ప్రవీణ్ లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లలో ముఖ్యమైన ది సెంట్రింగ్ పని రేటు అడుగుకు 51 రూపాయలు ఇస్తామని బిల్డర్స్ అసోసియేషన్ హామీ ఇవ్వడం హర్షనియమని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సెంట్రింగ్ కార్మికుల సమస్యలు శాంతియుతంగా పరిష్కరించుకుంటామని అన్నారు. ఇతర చిన్న చిన్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా తమ న్యాయమైన సమస్యలను శాసనసభ సమావేశాల్లో చర్చించాలని ఎమ్మెల్యేలను కోరారు. వలస కార్మికులకు కార్మిక శాఖ నుండి గుర్తింపు కార్డుల మంజూరుకి కార్మిక శాఖ కమిషనర్ ప్రకటించినట్లు వారు తెలిపారు. తమ సమ్మెకు మద్దతు తెలిపిన సెంట్రింగ్ కాంట్రాక్టు కార్మికులకు మేస్త్రీలకు, అసోసియేషన్ సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే పోరాటస్ఫూర్తితో శాంతియుతంగా సామరస్యంగా మిగతా డిమాండ్లను సాధించుకుంటామని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్, కోశాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కమలాకర్ రాజు గౌడ్, మహమ్మద్ అహమ్మద్,బోరబండ మక్సూద్ తదితరులు పాల్గొన్నారు. ఫీట్ కు 51 బిల్డర్స్ అసోసియేషన్ తమకు ఆమోదం తెలిపిందని తెలిపారు. ఇతర చిన్న చిన్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా తమ న్యాయమైన సమస్యలను శాసనసభ సమావేశాల్లో చర్చించాలని ఎమ్మెల్యేలను కోరారు. వలస కార్మికులకు కార్మిక శాఖ నుండి గుర్తింపు కార్డుల మంజూరుకి కార్మిక శాఖ కమిషనర్ ప్రకటించినట్లు వారు తెలిపారు. తమ సమ్మెకు మద్దతు తెలిపిన సెంట్రింగ్ కాంట్రాక్టు కార్మికులకు మేస్త్రీలకు, అసోసియేషన్ సంఘాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే పోరాటస్ఫూర్తితో శాంతియుతంగా సామరస్యంగా మిగతా డిమాండ్లను సాధించుకుంటామని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్, కోశాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కమలాకర్ రాజు గౌడ్, మహమ్మద్ అహమ్మద్,బోరబండ మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.



## పాత గుర్తునే కేటాయించాలి

**జలమండలి కామ్ గార్ యూనియన్**

**కొత్త గుర్తు కేటాయింపుకు నిరసనగా కార్మిక శాఖ కార్యాలయం వద్ద ధర్నా**

**పలువురు యూనియన్ నాయకుల అరెస్టులు**

సికింద్రాబాద్, మే 29 (వాయిస్ టుడే ప్రతినిధి): జిహెచ్ఎంసి జలమండలి ఎన్నికల్లో తమకు కొత్త గుర్తును కేటాయించడం అన్యాయమని, తమ పాత గుర్తు ను తమకే కేటాయించాలని జలమండలి బిఆర్టియు అనుబంధ సంస్థ అయిన కామ్ గర్ యూనియన్ అధ్యక్షులు రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కొత్త గుర్తులు కేటాయించడం పట్ల చిక్కడపల్లిలోని కార్మిక శాఖ కార్యాలయం లేబర్ కమిషన్ ఆఫీస్ ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాంబాబు, అసోసియేట్ అధ్యక్షుడు నారాయణ లు మాట్లాడుతూ... ఓడిపోతామనే దృక్పథంతోనే, కాంగ్రెస్ అధికార బలంతో ఐఎన్టియుసి తమ గుర్తుని తప్పించి, దుచ్చర్యకు పాల్పడిందని, ఇది వారికి సిగ్గుచేటని అన్నారు. గత నాలుగు దఫాలుగా జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ ఎన్నికల్లో బాణం గుర్తుపై తమ యూనియన్ పోటీ చేసి గెలిచిందని, ఈసారి తమకు కొత్త గుర్తులు కేటాయించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఓటమి భయంతో తమకు చక్రం గుర్తుని కేటాయించారని ఆరోపించారు. ఈ క్రమంలో నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దీంతో చిక్కడపల్లి పోలీసులు జోక్యం చేసుకొని కామ్ గర్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబు తోపాటు గా నిరసనకారులను చిక్కడపల్లి ఏసీపి జి.రణవీర్ రెడ్డి, సీఐ మల్లేశం నేతృత్వంలో అరెస్ట్ చేసిపోలీస్ స్టేషన్ కుతరలించారు. అనంతరం అసోసియేట్ అధ్యక్షుడు నారాయణ మీడియాతో మాట్లాడుతూ వెంటనే తమ గుర్తును తమకు కేటాయించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జిహెచ్ఎంసి , సెక్రటేరియట్ తో పాటు సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎల్లమయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ మేడ్చల్ శ్రీనివాస్, లక్ష్మీనారాయణ,వెంకటేష్, అడ్వైజర్ లక్ష్మణ్ కుమార్ మరియు, ఖలీల్, రామరాజుతదితరులు పాల్గొన్నారు.



## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామని హామీ..**

హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన చెట్ల మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో అయన కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. 1997-98 పదో తరగతి బ్యాచ్ కు చెందిన తోటి విద్యార్థులు మహేష్ కుటుంబ పరిస్థితి తెలుసకుని మానవత్వంతో ముందుకు వచ్చారు. గురువారం మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మిత్రులు,అతని భార్య,తల్లిదండ్రులు,తమ్ముడికి రూ.45 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో ఆ కుటుంబం ఒంటరిగా లేదని,తాము అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్నేహితులు మహేష్ తో గడిపిన పాఠశాల జ్ఞాపకాలు నెమరు వేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. జీవతంలో నిజమైన స్నేహం విలువ ఇలాంటి సందర్భాలలోనే తెలుస్తుందని అన్నారు. చిన్ననాటి మిత్రులు చూపిన మానవత్వాన్ని స్థానికులు అభినందించారు.



## గోపాలపూర్ ఊర చెరువు పూడికతీత పనులకు శంకుస్థాపన

**ఎంపీ కడియం కావ్యతో కలిసి పనులు ప్రారంభం**

**పాల్గొన్న కలెక్టర్,ప్రజాప్రతినిధులు,అధికారులు**

హనుమకొండ,వాయిస్ టుడే: హన్మకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్ గోపాలపూర్ ఊర చెరువుకు చేపట్టనున్న పూడికతీత పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ వాజ్ పాయి లతో కలిసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. సుమారు రూ.1 కోటి అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పూడికతీత పనుల ద్వారా చెరువు నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలాల మట్టాలు మెరుగుపడతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. చెరువులో పేరుకుపోయిన పూడికను తొలగించడం వల్ల వర్షాకాలంలో అధిక నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా గోపాలపూర్ పరిసర ప్రాంతాల్లో ప్రతి ఏడాది ఎదురయ్యే వరద ముంపు సమస్యలను తగ్గించడంలో ఈ పనులు కీలకంగా మారనున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. చెరువు సామర్థ్యం పెరగడం ద్వారా వరద నీటి ప్రవాహం నియంత్రణలోకి వచ్చి స్థానిక ప్రజలకు ఉపశమనం లభిస్తుందని వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధి,పర్యావరణ పరిరక్షణ,నీటి వనరుల సంరక్షణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాలు,పట్టణాల్లోని చెరువులను పునరుద్ధరించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందుబాటులో ఉంచడం సాధ్యమవుతుందని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల విజయవంతమైన అమలుకు ప్రజల సహకారం అవసరమని, చెరువులు మరియు ఇతర సహజ వనరుల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు,గోపాలపూర్ గ్రామస్థులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్

ఝరాసంగం మే 29 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నూతనంగా నిర్మించిన గృహంలో గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఝరాసంగం గ్రామానికి చెందిన భరతమ్మ--నాగేష్ దంపతులు నిర్మించిన ఈ ఇంటి గృహప్రవేశానికి ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహ యజమానులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచులు, గ్రామ పెద్దలు పాల్గొని గృహప్రవేశ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కలలు సాకారం అవుతున్నాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కేతకి చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, మల్లయ్య స్వామి, మాజీ సర్పంచ్ పెంటయ్య, టి. రాజేందర్ సింగ్, ఎం.డి. ఇస్మాయిల్, సి.హెచ్. దత్తు తదితరులు పాల్గొన్నారు.



## మెట్టుగుట్ట చైర్మన్‌ను పరామర్శించిన జంగా

కాజీపేట,వాయిస్ టుడే: కాజీపేట మండలంలోని మడికొండ మెట్టుగుట్ట ఆలయం చైర్మన్ పైడిపాల రఘుచందర్ తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,ఆ భగవంతుడు మృతురాలి ఆత్మకు శాంతి చేకూర్చాలని జంగా ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి పట్టివేత

**రూ.18.18 లక్షల విలువైన గంజాయి స్వాధీనం**

**ఇద్దరు వ్యక్తుల అరెస్ట్...**

సికింద్రాబాద్, మే 29 (వాయిస్ టుడే ప్రతినిధి): రైలుమార్గం ద్వారా అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులు, ఆర్పీఎఫ్ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.18.18 లక్షల విలువైన 36.374 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మే 28న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్ అక్రమ రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండటాన్ని గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా ట్రాలీ సూట్‌కేస్, బ్యాక్‌ప్యాక్‌లో గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఇద్దరిని మహారాష్ట్రకు చెందిన సుధాంశు కుమార్ (22), బీహార్‌కు చెందిన సుమన్ కుమార్ (28)గా గుర్తించారు. సుధాంశు పుణెలోని బార్క్లేస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో డేటా ఇంజినీర్‌గా పనిచేస్తుండగా, సుమన్ కిరాణా దుకాణం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితులు రోహిత్ సాని గోరఖే, అభయ్‌లు ఒడిశా నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. వీరి పరిచయంతో సుధాంశు, సుమన్‌లు ఒక్కో ట్రిప్‌కు రూ.10 వేల పారితోషికంతో గంజాయి రవాణాకు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. మే 25న నాగావళి ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి బ్యాగులతో ప్రయాణం ప్రారంభించిన నిందితులు, చర్లపల్లి స్టేషన్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారని గుర్తించి రైలులో నుంచి దిగిపోయి రెండు రోజుల పాటు ఓ లాడ్జిలో తలదాచుకున్నట్లు విచారణలో తేలింది. అనంతరం మే 28న భవ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌లో వాడికి వెళ్లేందుకు సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోగా పోలీసులు పట్టుకున్నారు. కేసును ఛేదించిన అధికారులను ఐజీపీ రైల్వే అండ్ రోడ్ సేఫ్టీ కె. రమేష్ నాయుడు అభినందించి, తగిన బహుమతులు ప్రకటించారు.



## తెలంగాణలో మళ్లీ టీడీపీకి పూర్వ వైభవం

**నందమూరి రామకృష్ణ**

సికింద్రాబాద్, మే 29 ( వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో టిడిపి పార్టీ పునర్‌వ్యవస్థీకరణ వేగంగా జరుగుతోందని, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని నందమూరి రామకృష్ణ, తీగల కృష్ణారెడ్డి లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం సీతాఫల్మండిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతిని పురస్కరించుకొని, టీడీపీ సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందమూరి రామకృష్ణ, మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ క్యాడర్ బలంగా ఉందని, త్వరలోనే టీడీపీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణలో పార్టీ పునర్‌వ్యవస్థీకరణ వేగంగా జరుగుతోందని అన్నారు. తన తండ్రి ఎన్టీఆర్ ప్రజల కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించారని ముఖ్య అతిథిగా హాజరైన నందమూరి రామకృష్ణ గుర్తుచేసుకున్నారు. ఆకాశం, భూమి, సూర్య చంద్రులు ఉన్నంతకాలం తారకరాముని స్మరణ చిరస్థాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపారని, పేద ప్రజల అభ్యున్నతే ఆయన జీవిత లక్ష్యమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నందమూరి రామకృష్ణ, తీగల కృష్ణారెడ్డి, కూన శ్రావణ్‌లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిటాల విజయ్‌కుమార్, జి.వి. కృష్ణ, నాగ మల్లీశ్వరి, రమేష్‌బాబు, చిట్టి వీరయ్య, ప్రవీణ్‌కుమార్, చిరంజీవి రాజు, పొట్టి శ్రీను, శేషిరేఖ, నాయుడు, వెంకటస్వామి, మురళీకృష్ణ, రాహుల్, చందర్ ముదిరాజ్, దేవేందర్, చంద్రమోహన్, కట్ట రాములు, నల్లగుట్ట రాజు, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్స్ ప్రీ స్కూల్‌ను ప్రారంభించిన గుండాల కృష్ణ

**నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాల ఏర్పాటు అభినందనీయం: గుండాల కృష్ణ**



ఖమ్మం (వాయిస్ టుడే) : ఖమ్మం నగరంలోని డి.ఆర్.డి.ఏ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మార్స్ ప్రీ స్కూల్‌ను ఎస్‌బీఐటీ, ఆర్‌జేసీ విద్యాసంస్థల అధినేత గుండాల కృష్ణ శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గుండాల కృష్ణ మాట్లాడుతూ, బీటెక్ పూర్తి చేసిన యువత ప్రజలకు నాణ్యమైన విద్య అందించాలనే మంచి ఆలోచనతో విద్యాసంస్థను స్థాపించడం అభినందనీయమని అన్నారు. సమాజాభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని, చిన్నారులకు మెరుగైన విద్యను అందించే దిశగా మార్స్ ప్రీ స్కూల్ పనిచేయాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు బలమైన పునాది వేయడంలో ప్రీ స్కూల్ విద్య ఎంతో ముఖ్యమైనది. ఈ పాఠశాల భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది మంచి గుర్తింపు పొందాలని కోరుకుంటున్నాను అని గుండాల కృష్ణ పేర్కొన్నారు.పాఠశాల డైరెక్టర్ మౌనిక మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆధునిక బోధనా విధానాలతో పాటు పిల్లల మానసిక, శారీరక వికాసానికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు శీలంశెట్టి వీరభద్రం, జక్కుల లక్ష్మయ్య

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం 30 మే 2026



## లింగాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించిన లింగాపూర్ సర్పంచ్ మణిదీప్

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నియోజకవర్గంలో హత్నూర మండలంలోని లింగాపూర్ గ్రామంలో శిథిలావస్థకు గురైన అంగన్వాడీ కేంద్రానికి నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేయించిన గ్రామ సర్పంచ్ చార్ల మణిదీప్ గారు, మరమ్మతులు పూర్తయిన అనంతరం శుక్రవారం నాడు అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లింగాపూర్ సర్పంచ్ చార్ల మణిదీప్ మాట్లాడుతూ, గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పునరుద్ధరించడం జరిగిందని, అదేవిధంగా ప్రీ-ప్రైమరీ పాఠశాల కూడా మంజూరు చేయించామని తెలిపారు. గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఆవుల

కోదాడ మే 29: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించి, జైలు జీవితం అనుభవించిన ఆవుల రామారావుకు ఉద్యమకారుల ఫోరంలో కీలక బాధ్యతలు దక్కాయి. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆయన నియమితులయ్యారు. ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ నియామక పత్రాన్ని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ చేతుల మీదుగా శుక్రవారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో రామారావుకు అందజేశారు. ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఫోరం అండగా ఉంటుందన్నారు. ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లిన వారికి మద్దతుగా నిలుస్తూ, ఉద్యమకారులందరినీ ఐక్యం చేసి వారి శ్రేయస్సు కొరకు పాటుపడాలని కోరారు. అనంతరం నూతన ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి, అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు, తుపాకుల. భాస్కర్,నియోజకవర్గం నాయకులుఏనుగుల ఏలేశ్వరావు, మట్టపల్లి. శ్రీనివాస్,మునగాల మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పొలంపల్లి. వెంకటేశ్వర్లు, కోదాడ మండల అధ్యక్షులు కొల్లూరి. వెంకటేశ్వర్లు,అనంతగిరి మండల అధ్యక్షులు సైదులు నాయక్,రాష్ట్ర నాయకులు అజాహార్,కొత్త. శ్రీనివాస్,కుడుముల రాంబాబు, గుండెపంగు రవి, కుడుముల శివ, రజిని,తమలపాకుల. సైదులు పాస్టర్. దానియేలు తదితరులు పాల్గొన్నారు.




## మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఈడిఎం చల్లా దుర్గారావు

మాడుగులపల్లి, మే 29 ( వాయిస్ టుడే): మండల కేంద్రంలోని మీసేవ ఆధార్ కేంద్రాన్ని నల్లగొండ జిల్లా ఈడిఎం (ఎలక్ట్రానిక్ డిస్ట్రిక్ట్ మేనేజర్) చల్లా దుర్గారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు కేంద్రంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ సేవలు, వివిధ ధ్రువపత్రాల దరఖాస్తులు స్టేషనరీని ఆయన స్వయంగా నిశితంగా పరిశీలించారు.

### ప్రజలతో ముఖాముఖి

తనిఖీలో భాగంగా మీసేవ సర్వీసుల కోసం వచ్చిన మండల ప్రజలతో చల్లా దుర్గారావు నేరుగా మాట్లాడారు కేంద్రంలో సేవలు సకాలంలో అందుతున్నాయా? నిర్వాహకుల తీరు ఎలా ఉంది అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

### జిల్లా ఈడిఎం చల్లా దుర్గారావు కీలక ఆదేశాలు

ఈ సందర్భంగా చల్లా దుర్గారావు మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో ప్రజలు అప్లికేషన్ చేసుకున్న తర్వాత ఆ దరఖాస్తు పత్రాలను (హార్డ్ కాపీలను) మళ్లీ ఎక్కడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు దరఖాస్తు ప్రక్రియ పూర్తి కాగానే ఆన్‌లైన్ లోనే నేరుగా అప్లికేషన్ అప్‌లోడ్ అయిపోతుందని, కాబట్టి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని వివరించారు. కేంద్రానికి వచ్చే మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా సేవలు అందించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని, అధిక రుసుములు వసూలు చేయకూడదని మీసేవ యాజమాన్యానికి చల్లా దుర్గారావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిస్టిక్ మేనేజర్ శివ మీసేవ కేంద్ర నిర్వాహకులు, సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా బాలసదనం, దివ్యాంగుల పాఠశాల ప్రారంభోత్సవం

### - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మే 29 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు పేర్కొన్నారు. గత పాలకుల హయాంలో నిర్లక్ష్యానికి గురైన సుల్తానాబాద్‌కు తిరిగి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పట్టణంలోని మార్కండేయ కాలనీలో రెండు కోట్ల ఎనిమిది లక్షల వ్యయంతో నిర్మించిన బాలసదనం,క్యాడర్ దివ్యాంగుల పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, త్వరలోనే మరో పదిహేను లక్షలతో ఆధునిక వృద్ధాశ్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.గత బీఆర్ఎస్ పాలనలో పాత తాలూకా సీడీపీఓ నిధులను, కార్యాలయాలను సుల్తానాబాద్ నుంచి తరలించారని, ప్రస్తుతం వాటిని తిరిగి తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క సహకారంతో సుల్తానాబాద్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

బాలసదనం ప్రాంగణంలో నూతన హంగులతో టాయిలెట్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వృద్ధులను తమ తల్లిదండ్రులు, తాతలుగా భావించి వారి భోజనం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్వాహకులకు సూచించారు. దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారులు ప్రశాంతంగా గడిపేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.డబుల్ రోడ్డు నిర్మాణం నుంచి బాలసదనం వరకు రెండు కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. సుల్తానాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, చింతల రాజు, ఎండీ రఫీక్, గాదాసు రవి,పార్టీ శ్రేణులు సాయిరి మహేందర్, ముస్త్యల రవీందర్, కందుకూరి ప్రకాష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్ లు , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..



## యువకుడు ఆత్మహత్య



మహబూబ్నగర్ జిల్లా మే 29 (వాయిస్ టుడే) : జడ్చర్ల /నవాబుపేట మండలం దరిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని మోరంబావి గ్రామానికి చెందిన పండుగ నరేష్ (30) యువకుడు తమ గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో గల వేప చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అవివాహితుడైన నరేష్ ఫరుక్ నగర్ మండల పరిధిలోని ఎలికట్ట సమీపంలో గల క్రషర్ మిషన్ లో స్టోన్ క్రషర్ వర్కర్ గా పనిచేసేవాడు. రోజు మాదిరిగానే గురువారం విధుల నిర్వహణకు హాజరై సాయంత్రం ఏడు గంటల సమయంలో తిరిగి ఇంటికి చేరుకున్న నరేష్ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి గేదెలకు పాలు పితుక్కొని వచ్చి మిల్క్ సెంటర్ లో పాలు పోసి తిరిగి రాత్రి 8:30 గంటల ప్రాంతంలో తమ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. అక్కడే గల వేప చెట్టుకు పశువులను కట్టివేసే తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి 9:30 గంటల ప్రాంతంలో అటుగా వెళ్లిన మృతుడి పెదనాన్న కొడుకు పండుగ సాయిరాం వేప చెట్టుకు నరేష్ మృతదేహం వేలాడుతూ ఉండడాన్ని చూసి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వెంటనే మృతుడి తల్లి పెంటమ్మ ఆయన సోదరుడు చెన్నయ్యలు వారి బంధువులతో కలిసి అక్కడికి వెళ్లి చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతుని తల్లి విచారణ జరిపి తమ కుమారుడి మృతికి కారణాలు విచారణ జరపాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై జనార్ధన్ తెలిపారు.

## మహిళ అదృశ్యం



మహబూబ్నగర్ జిల్లా మే 29 (వాయిస్ టుడే) : జడ్చర్ల/నవాబుపేట్ కుమారుడితో సహా మహిళా అదృశ్యమైన సంఘటన కొత్తపల్లిలో చోటు చేసుకుంది.ఏఎస్ఐ జనార్ధన్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా,చౌడాపూర్ మండలం,కొత్తపల్లి గ్రామానికి చెందిన కావలి శిల్ప(22)అనే మహిళకు గత 5సంవత్సరాల క్రితం వికారాబాద్ జిల్లా,మండల పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి శేఖర్ తో వివాహం జరిగింది.వీరికి ఒక కుమారుడు నవీన్(2)కలడు,ప్రస్తుతం శిల్ప 7నెలల గర్భవతి,గత కొన్ని రోజుల క్రితం పుట్టింటి(కొత్తపల్లి)కి శిల్పను కుటుంబ సభ్యులు కుమారునితో సహా తీసుకురావడం జరిగింది.పుట్టినింటిలో ఉన్న శిల్ప ఈ నెల 12వ,తేదీ రాత్రి దాదాపు 2గంటల సమయంలో కుమారుడు నవీన్ తో సహా అదృశ్యమైంది.గతంలో యన్మనగండ్ల గ్రామానికి చెందిన మహేందర్ అనే వ్యక్తి శిల్పను తీసుకపోవడం జరిగింది.ప్రస్తుతం మహేందర్ కూడా అదృశ్యంలో ఉన్నాడు.దీంతో కుటుంబ సభ్యులు శిల్ప ఆచూకీ కోసం తెలిసిన వారిని బంధువులను అడిగిన ఆచూకీ లభించనందున శిల్ప తండ్రి చెన్నయ్య శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జనార్ధన్ తెలిపారు.



## నిక్షయ్ శివిర్ ఎక్స్‌రే టీబీ స్క్రీనింగ్ పరీక్షలు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-29: టీబీ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా నిక్షయ్ శివిర్ టీబీ స్క్రీనింగ్ కార్యక్రమం ఐతరాజుపల్లి గ్రామంలో నిర్వహించబడింది. గర్రెపల్లి పి హెచ్ సీ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ సహకారంతో ఆధునాతన ఎక్స్‌రే పరికరం ద్వారా ఛాతి ఎక్స్‌రే పరీక్షలు చేపట్టారు.ఈ శిబిరంలో సుమారు నూట ముప్పైమంది గ్రామ ప్రజలకు టీబీ నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించారు. గ్రామ ప్రజలు ఆరోగ్య పరీక్షలకు మంచి స్పందన చూపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్, వార్డు మెంబర్లు ఎర్రం రమణారెడ్డి, గుడాల మారుతి, న్యాతరీ అరవింద్, ఎర్రం రమ్య, మాజీ వార్డు మెంబర్ రమణాచారి, సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సంతోష్, ఎ ఎన్ ఎం షబానా, భూలక్ష్మి, ఆశా కార్యకర్తలు ప్రమీల, కవిత, జమున, స్వరూప, సరోజన, హెచ్ ఎ రాజేశ్వర్ రావు,పి హెచ్ ఎన్ భారతి, అనిత, ఎక్స్‌రే టెక్నీషియన్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## యం జి యం సూపర్డెంట్‌ను కలసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్స్

వరంగల్ ( వాయిస్ టుడే) మే 29 : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (IHR) పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్స్ బృందం శుక్రవారం ఎంజీఎం సూపర్డెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసేవ, సామాజిక కార్యక్రమాలు, పేషంట్స్ అందించే వైద్య సేవలు సంబంధించిన పలు అంశాలపై అయన తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో (IHR) పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్స్ కోల శివరామకృష్ణ, మురళీకృష్ణ, శ్రవణ్ కుమార్, మధుకర్, సునీల్ కుమార్, డాక్టర్ కే.సురేష్ బాబు మరియు శివకృష్ణ పాల్గొన్నారు. అలాగే భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని డాక్టర్ హరిచంద్ర రెడ్డి కి తెలియజేయడం జరిగింది.

# ప్రజాపాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి..చేతల్లో మాత్రం శూన్యం..**

**గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వ్యాఖ్యలు..**



హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నా చేతల్లో మాత్రం శూన్యమే కనిపిస్తోందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం పరకాల,నడికూడ మండలాలకు చెందిన సర్పంచులు,ఉపసర్పంచులతో కలిసి హనుమకొండలోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు,అభివృద్ధి పనుల దుస్థితి,పార్టీ పరిస్థితులపై,సభ్యత్వ నమోదు కార్యక్రమంపై మరియు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడితప్పిందన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు అంటూ ప్రజలకు పెద్ద ఎత్తున హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రతిరోజూ కొత్త మాటలు చెబుతున్నారే తప్ప అభివృద్ధి కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచాయని,పల్లె ప్రగతి,రైతుబంధు,మిషన్ భగీరథ,మిషన్ కాకతీయ వంటి పథకాలతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారాయని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు నిలిపివేసి సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం,డ్రైనేజీ,వీధి దీపాలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రకటనలకే పరిమితమైందని మండిపడ్డారు. ప్రజాపాలన పేరుతో ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం అసలు ప్రజల సమస్యలపై కనీస చిత్తశుద్ధి చూపడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులతో ముందుకెళ్తోందని, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం తప్ప రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు,మహిళలు,గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాబోయే రోజుల్లో ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు. కేంద్రప్రభుత్వం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అప్రమత్తంగా ఉండాలని,పార్టీ చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీశ్రేణులు బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల,నడికుడ మండలాల బిఆర్ఎస్ సర్పంచులు,ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# పేదలను కాదని సంపన్నులకు అప్పగిస్తారా..?

ఖమ్మం , మే 29 ( వాయిస్ టుడే): నిలువ నీడ లేక ఎన్నెస్పి కాలువ కట్టలపై గుడిసెలు వేసుకుంటే బలవంతంగా తొలగించిన రెవెన్యూ, పోలీస్ అధికారులు సంపన్నులు అక్రమిస్తే ఎందుకు నోరెత్తడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ప్రశ్నించారు. పేదలకు ఒక రీతి, సంపన్నులకు మరో రీతిగా చట్టంలో రాసి ఉందా అని అలా ఉంటే అధికారులు వెంటనే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలోని ఎన్నెస్పి స్థలాల ఆక్రమిత ప్రాంతాలలో –సిపిఐ బృందం పర్యటించింది. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రదేశాల్లో యధేచ్ఛగా నిర్మాణాలు జరుగుతుండటాన్ని పరిశీలించారు. అధికారులు, ఉద్యోగ విరమణ చేసిన అధికారులు, రాజకీయ నాయకులే ఈ ఆక్రమణ దారుల్లో ఉన్నారని సురేష్ తెలిపారు. పేదల గుడిసెలను తొలగించేందుకు –న్యాయస్థానాలను ఆశ్రయించి నిర్దాక్షిణ్యంగా ఎన్నెస్పి కాలువ కట్టలపై పేదల గుడిసెలను తొలగింపజేసిన రాజకీయ –నాయకులే ఇప్పుడు స్థలాలను ఆక్రమించి షెడ్లు వేయడం శోచనీయమన్నారు. ఎన్నెస్పి మేజర్ 2లో 66 అడుగుల వెడల్పున నాగార్జున సాగర్ కాలువ ఉన్నట్లు అధికారులు ధృవీకరించారని 12వ డివిజన్లో అష్టలక్ష్మి దేవాలయం ముందు భాగంలో ఓ వ్యాపారితో మొదలైన ఆక్రమణ గొల్లగూడెం రోడ్డు వెంబడి యధేచ్ఛగా సాగుతుందన్నారు. –ఇప్పటికే కొందరు తమ నిర్మాణాలను పూర్తి చేయగా మరి కొందరు గతంలో ప్రభుత్వం వేసిన ఫెన్సింగ్లను తొలగించి ఆక్రమణలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని సురేష్ తెలిపారు. కొందరు రాజకీయ నాయకులు ప్రోద్బలంతోనే ఇది జరుగుతుందని ఇందులో కొందరు కేవలం స్థలాల ఆక్రమణ కోసమే పార్టీలు మారారని సురేష్ –ఆరోపించారు. పేదల గుడిసెలను తొలగించి గ్రీన్బెల్ట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన అధికారులు గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేయకపోగా ఆక్రమణలను పట్టించుకోవడం లేదన్నారు. ఆక్రమణలను తొలగించకపోతే తిరిగి పేదల చేత ఈ స్థలాలను ఆక్రమించుకుని నివాసాలు ఏర్పాటు చేస్తామని సురేష్ హెచ్చరించారు. అధికార పార్టీకి చెందిన కొందరి ప్రోద్బలమే ఈ ఆక్రమణలకు కారణమని ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని గుర్తెరిగి తగు చర్యలు తీసుకోవాలని సురేష్ డిమాండ్ చేశారు. పరిశీలిన బృందంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి.. రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు గాంధీ, సిపిఐ నాయకులు ఉపేందర్, –నర్సింహారావు, సైదులు, మదూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం, మే 29(వాయిస్ టుడే): కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు పినరై విజయన్ మరో 10 మందిపై కేంద్ర బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా తమ చెప్పు చేతుల్లో కొనసాగుతున్న ఈ డి. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రేట్ సంస్థతో కేరళ మాజీ సీఎం ఇంటిపై దాడులు చేయించడం దుర్మార్గపు చర్య అని, రాజకీయ కక్ష తో ఈ చర్యలకు బి జేపీ ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మండి పడ్డారు. ఈ డి తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతున్నాయని దానివల్ల నే బిజెపి ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు.కేరళ మాజీ ముఖ్యమంత్రి ఇంటిపై ఈడి దాడులకు నిరసనగా సిపిఐ (ఎం )పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ,ఈ డి సంస్థ దిష్టిబొమ్మను శుక్రవారం పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు .అనంతరం పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు అతిథులు గా పాల్గొనిమాట్లాడారు కేరళ రాష్ట్రంలో ఎన్నికల ముందు బిజెపి కాంగ్రెస్ పార్టీలు కలిసి ఉమ్మడిగా పినరై విజయన్ పై తప్పుడు ప్రచారం చేశారాన్నారు. ఎన్నికల అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ. కేరళ ముఖ్యమంత్రి సతీశన్ ఢిల్లీలో చర్చలు చేసి ఆ సందర్భంగానే విజయన్ ఇంటిపై ఈడి దాడులను చేయించడం జరిగిందన్నారు. ఇది రాజకీయ దుర్బుద్ధితో సిపిఎం పార్టీని కేరళ మాజీ ముఖ్యమంత్రి విజయన్ అప్రతిష్టపాలు చేయడం కోసం కేంద్ర బిజెపి . రాష్ట్ర కాంగ్రెస్ ఈ దుర్మార్గపు చర్యలకు పూనుకున్నదనీ ధ్వజమెత్తారు.ఈ చర్యలను ఖండిస్తూ కేరళ రాష్ట్రవ్యాప్తంగా. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున విజయన్.కు సిపిఐ (ఎం )పార్టీకి మద్దతుగా ఉద్యమాలు జరుగుతున్నాయనీ తెలిపారు.దీనిలో భాగంగా నే పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

## అనాటి నాయకుల త్యాగాలను మరవద్దు..

ఖమ్మం , మే 29 ( వాయిస్ టుడే ): తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) 12 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపిటీఎఫ్ గా ఉన్నప్పుడు సంఘంలో పనిచేసిన సీనియర్ నాయకులు జూమ్ ద్వారా ఆన్లైన్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు బి లక్ష్మయ్య, చల్ది బాబురావు, సాధినేని పూర్ణచంద్రరావు, శ్రీమతి చూడామణి, కే రామ్మోహన్ తదితర నాయకులు మాట్లాడారు. ఆనాటి త్యాగాలను నేటి తరాలకు గుర్తు చేశారు. ఆంధ్ర నాట వెలసిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులకు సంఘం పెట్టుకునే హక్కును సాధించిందని గుర్తు చేశారు. చెన్నుపాటి, సింగారాజుల త్యాగలతో నిర్మితమై, విస్తరించి లక్షలాది ఉపాధ్యాయులకు అండగా నిలిచిందని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్రంలో అతి పెద్ద ఉపాధ్యాయ సంఘం ఉండి, తెలంగాణ ఏర్పడిన తర్వాత టిపిటిఎఫ్ గా మారిందని అన్నారు. ఈ తరం ఉపాధ్యాయులు ఆనాటి నాయకుల త్యాగాలను వారు అందించిన అనేక ఆర్థిక ఫలాలను మర్చిపోకుండా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థులకు రక్షగా, ప్రైవేటు విద్యా సంస్థల వ్యాప్తిని నిరోధించడంలో టి పి టి ఎఫ్ కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. విద్యా రంగంలో వస్తున్న అనేక మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందరికీ సమాన కామన్ స్కూల్ విద్యా విధానం కోసం పోరాడాలని తెలిపారు. నేడు సంఘంలో ప్రశ్నించే నాయకత్వాన్ని పక్కకు పెడుతూ, గాలివాటంగా వెళుతూ సమస్యల పరిష్కారంలో వెనుకబడి పోవడం వలనే రాను రాను ఉపాధ్యాయులకు దూరం అవుతూ ఉన్న స్థితి కనపడుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే ఇప్పటికైనా ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉపాధ్యాయ ఉద్యమాలే శరణ్యమని భావించి ఉమ్మడి ఉద్యమాల వైపు టి పి టి ఎఫ్ ముందు వరుసలో ఉండాలని అందుకు నాయకత్వం ఒక విజన్ తో పని చేయాలని ఆకాంక్షించారు. కేవలం ఒక పార్టీ మూసలో పనిచేస్తే సంఘం నిర్వీర్యం అవుతుందని ఆ వైపుగా కొందరు ప్రయత్నం చేస్తున్నారని వారి ప్రయత్నాలను తిప్పికొట్టి సంఘాన్ని రక్షించే బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలని కోరారు, కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖమ్మం జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు, ఈజిఆర్ వెస్లీ, హనుమంతరావు, ఆదినారాయణ, కిషన్ రావు, ఎన్ రవి, తిరుమల్, వసంతరావు, ఆర్ యాదగిరి, కురసం వెంకటేశ్వర్లు,బి లక్ష్మీ కుమార్, బి హనుమంతు, సుధాకర్ రెడ్డి,వాసిరెడ్డి శేషగిరిరావు,ఎం శంకర్రావు,చిరుమామిళ్ల రాంబాబు,జ్యోతి తదితర ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నాయకులు ఈరోజు జరిగిన జూమ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

## మహాత్మా జ్యోతి బాపూలే గురుకులాల నాన్ టీచింగ్ స్టాఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశం

కరీంనగర్, మే 29(వాయిస్ టుడే): భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపూలే గురుకులాలలో పని చేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం తొలగించే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర నాయకులు విజయ్ డిమాండ్ చేశారు.గత 2017 సంవత్సరం నుండి స్వీపింగ్,హౌస్ కీపింగ్,సెక్యూరిటీ, శానిటేషన్ విభాగాల్లో సేవలు అందిస్తున్న కార్మికులను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కాంట్రాక్టర్లకు టెండర్ ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గురుకుల విద్యాసంస్థలు సక్రమంగా నడవడంలో నాన్ టీచింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి కార్మికులను ఒక్కసారిగా విధుల నుండి తొలగించడం వారి కుటుంబాలను రోడ్డున పడేసినట్టేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు నిరుద్యోగ నిర్మూలన, యువతకు ఉద్యోగాల కల్పన గురించి మాట్లాడుతూనే,మరోవైపు ఇప్పటికే పనిచేస్తున్న కార్మికుల ఉద్యోగాలను తొలగించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు కనీస వేతనాలు,ఈఎస్ఐ,పీఎఫ్ వంటి హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే తొలగింపుల నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఎంఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రావణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ నాయకులు మెండే శివశంకర్,అంజన్న,సుజాత, నిర్మల,భాగ్య,గురుకుల కార్మికులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ (SIR) మీద గ్రామ గ్రామాన అవగాహన కల్పిస్తాం

**పోలింగ్ బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి.**

**హుజురాబాద్ పార్టీ కార్యాలయంలో సర్‌పై నాయకులకు అవగాహన కార్యక్రమం.**

**ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,వొడితల ప్రణవ్ బాబు.**



హుజూరాబాద్ మే 29 (వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్ పై వాడ వాడల ప్రజలకు అవగాహన కల్పించి ముందుకు వెళ్లాలని, దానికోసం పోలింగ్ బూత్ ఏజెంట్లు పకడ్బందీగా కృషి చేయాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సర్ కో ఆర్డినేటర్ (సమన్వయ కర్త) కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో సర్ పై అవగాహన కార్యక్రమాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఉందని దాన్ని అలాగే కొనసాగించాలని,ప్రజాస్వామ్యంలో ఓటు అనేది చాలా ముఖ్యమని సర్ పేరుతో బీజేపీ చేస్తున్న వాటిని కాంగ్రెస్ కార్యకర్తలుగా ప్రజల ఓటు హక్కు కాపాడాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న అన్ని పోలింట్ బూత్ లలో కాంగ్రెస్ నాయకులు సర్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,వైస్ ఛైర్మన్ అంజలి,కౌన్సిలర్లు,జిల్లా ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,దేవస్థాన చైర్మన్లు,డైరెక్టర్లు,అన్ని మండలాల అధ్యక్షులు,అధ్యక్షురాల్లు,బ్లాక్ కాంగ్రెస్ బీసీ,ఎస్సీ,మైనారిటీ,సేవాదళ్,పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## పంట పొలాల్లో వ్యర్థాలను తగులబెట్టవద్దు

### రైతులకు ఎస్ఐ హరిత అవగాహన

ముదిగొండ మండలం మే 29 వాయిస్ టుడే: ముదిగొండ మండల వ్యాప్తంగా మరియు న్యూ లక్ష్మీపురం గ్రామ పరిసరాల్లోని పంట పొలాల్లో వ్యర్థాలకు నిప్పు పెడుతున్న రైతులకు సీఐ మురళీ ఆదేశాలతో స్థానిక ఎస్ఐ హరిత శుక్రవారం ప్రత్యేకంగా రైతులకు అవగాహన కల్పించారు. పంట కోతల అనంతరం మిగిలిపోయిన వ్యర్థాలను తగులబెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు, ఎండాకాలంలో మంటలు పక్కనున్న పొలాలకు, గడ్డివాములకు వ్యాపించి భారీ ప్రాణ, ఆస్తి నష్టాలు జరిగే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. పొలాల్లో మంటలు పెట్టడం వల్ల భూమిలో ఉండే మిత్రపురుగులు, సూక్ష్మజీవులు నశించి భూసారం తీవ్రంగా దెబ్బతింటుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యర్థాలను దహనం చేయడం చట్టరీత్యా నేరమని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతులు వీటిని తగులబెట్టడానికి బదులుగా రోటవేటర్ యంత్రాల ద్వారా భూమిలోనే దున్నిస్తే అది ప్రకృతి ఎరువుగా మారి పంటకు ఎంతో మేలు చేస్తుందని ఎస్ఐ సూచించగా, రైతులు సానుకూలంగా స్పందించి ఇకపై పొలాల్లో మంటలు పెట్టబోమని హామీ ఇచ్చారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రొద్దుటూరు గౌరీశంకర్

తొర్రూరు , మే 29 వాయిస్ టుడే : ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తొర్రూరు పట్టణానికి చెందిన ప్రొద్దుటూరు గౌరీశంకర్ ను నియమించినట్లు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ శుక్రవారం హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో ప్రకటించి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం లో ఉంటూ పలు సేవా కార్యక్రమాలు సంఘ అభివృద్ధికి చేసిన కృషి ఆర్యవైశ్యులు రాజకీయ చైతన్యం కల్పించిన గౌరీ శంకర్ సేవలను గుర్తించి నియమించడం జరిగింది అన్నారు. ఈ పదవిలో రెండు సంవత్సరాల పాటు ఉంటారని తెలిపారు. తన సేవలను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మరోసారి నియమించినందుకు గాను రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులకు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్యులకు గౌరీశంకర్ కృతజ్ఞతలు తెలిపారు.






## ఘనంగా టిపిటిఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తొర్రూరు, మే 29 వాయిస్ టుడే : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఎంపీపీఎస్ దంతాలపల్లి లో ఘనంగా నిర్వహించారు. టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు తాలురీ రవీందర్ టిపిటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం టిపిటిఎఫ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా టీపిటిఎఫ్ అధ్యక్షులు తాలూరి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ , ఉపాధ్యాయుల కోసం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన నూతన వైద్య విధానములో అనేక లోపాలు ఉన్నాయని అందులో ముఖ్యంగా హెల్త్ కార్డు ఎంపిక కోసం ఉద్యోగ,ఉపాధ్యాయులకు కావాలా వద్దా అనే విషయంలో ఆప్షన్ ఇవ్వాలని ఏఏ వైద్యశాలలు ఈ పథక పరిధిలోకి వస్తాయో ఇంతవరకు తెలియ చేయకపోవడం సరైన విధానం కాదని కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి ఈహెచ్ఎస్ రికవరీ ఉండాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల నుంచి 1.5 శాతం రికవరీ చేస్తుంది కానీ ఇంతే మొత్తాన్ని ప్రభుత్వం జమ చేయవలసి ఉంటుందన్నారు.ఆ విషయంలో ప్రభుత్వం వద్ద స్పష్టత లేకపోవడం లోనే మోసం ఉందని దీనిని ప్రైవేటు వైద్యశాలలు వైద్యం చేయడంలో జాప్యం చేసే అవకాశం ఉందని తక్షణమే ఈ లొసుగులన్నింటిని సవరించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయడం కోసం తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి లోపాలులేని ఉద్యోగులందరికీ ఆమోదయోగ్యమైన ఈహెచ్ ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. టిపిటి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సురేష్ మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వము నుంచి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ పట్ల, ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం అలుపెరగని పోరాటం చేస్తూ ఉపాధ్యాయ ఉద్యమాలకే దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిపిటిఎఫ్ కార్యకర్తలు డి నగేష్, ఉమేష్ ,వెంకన్న, రామ్మూర్తి, ఎమ్మార్సీ సిబ్బంది ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ఖమ్మం, మే 29 (వాయిస్ టుడే): నందమూరి తారక రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 31న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాము తెలిపారు. నగరంలోని స్వర్ణభారతి కమ్మవారి కళ్యాణ మండపంలో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, నేత్ర, చర్మవ్యాధులు, ఈఎన్‌టీ, స్త్రీరోగాలు, శిశు వైద్యం, యూరాలజీ, న్యూరో, సైకియాట్రీ తదితర విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు సేవలు అందించనున్నారు. రక్తపరీక్షలు, షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్‌రే, మామోగ్రామ్ వంటి పలు వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు.సమాజ సేవలో భాగంగా నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు అవసరమైన వైద్య సలహాలు, పరీక్షలు పొందేందుకు ఈ శిబిరం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

## హజ్, మానవ సమానత్వాన్ని చాటి చెబుతుంది

**షేఖ్ అబ్దుల్ బాసిత్**

ఖమ్మం, మే 29(వాయిస్ టుడే): సృష్టికి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడేనని మాన విశ్వ వ్యాప్తంగా ఉన్న మానవులంతా కులము, మతము, వర్ణం, వర్గం ప్రాంతం బేధభావాలు లేకుండా మీరంతా ఒక్కటేనని హాజ్ చాటి చెబుతుంది అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.పవిత్ర శుక్రవారం సందర్భంగా, చుంచు పల్లి మండలం, రుద్రంపూర్ గ్రామపంచాయతీ లోని మస్జిద్ ఎ ఖుబా జరిగిన ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవులంతా సమానమే అని చాటి చెప్పి, ధనం హోదా, అందలం, అధికార అహంకారం వదిలి, మంచి మానవతా విలువలు కలిగి, సహనం, ప్రేమ , త్యాగ గుణాలు పెంపోదించి సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా చేయాడాని



ఇస్లాం లో హజ్ యాత్ర తప్పని సరి చేయడం జరిగింది అని అన్నారు. హజ్ యాత్ర ముగించుకొని తిరిగి వచ్చాకా, హాజీలు తమ చుట్టూ ఉన్న అసమానతలను దూరం చేస్తూ, సమాజం లో మంచిని పెంచి, చెడును నిర్మూలించి, దైవ భీతి ఆధార సత్ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మసీదు ఇమామ్ మౌలానా మజ్హార్, సోను బాయ్, మదార్ సాహెబ్, తాజుద్దీన్, రఫీ , షబ్బీర్ హుస్సేన్, ఉమర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శనివారం 30 మే 2026



## ప్రవేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం**

కరీంనగర్, మే29(వాయిస్ టుడే): జిల్లావ్యాప్తంగా అన్ని ప్రైవేటు పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఫీజులు నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ,అనుబంధ సంఘాల నాయకులు దొగ్గలి శ్రీధర్,నారోజు రాకేష్ చారి,క్రాంతి ఉన్నత విద్యాధికారిని ఏడి మాధవికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రించే బోర్డులు ఏర్పాటు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులకు అడ్మిషన్ల ఫీజు,సంవత్సర టర్మ్ ఫీజు చెల్లించే విధాన ప్రక్రియ సులభంగా ఉంటుందని వారు తెలిపారు.



## ఘనంగా సందల్ షరీఫ్ ఉత్సవం

**– భక్తులతో కిట కిటలాడిన బిజిగిర్ షరీఫ్ దర్గా**

జమ్మికుంట, మే 29 (వాయిస్ టుడే): మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హ్రజత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాఅలై,హ్రజత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాఅలై,హ్రజత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాఅలై,హ్రజత్ సయ్యద్ ముర్తుజా షావలి రహమతుల్లాఅలై దర్గాలోని సమాధులకు వేలాదిమంది భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకోగా శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలకు సంధల్ షరీఫ్ (గ్రంథ లేపణం) ఉత్సవం భక్తిపారవశ్యంతో జరిగింది. వేలాది మంది భక్తులు ఆనందోత్సాహాలతో ఉత్సవంలో పాల్గొని సంధల్ షరీఫ్ ( గ్రంథ లేపణం) మొల్లాపల్లి,పెద్ద బిజిగీర్ షరీఫ్ నుండి మేళ తాళాల మధ్య దర్గాకు తీసుకొని వచ్చారు. సంధల్ ను దర్గాలోని సమాధులకు అలరింపచేశారు. ముస్లిం మత గురువు మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. దర్గా ముజావర్లు హైదరాబాద్ నుండి తెచ్చిన ప్రత్యేక చాదార్లు దర్గాలోని సమాధులకు సమర్పించినారు. భక్తులు క్యూలో నిలబడి దర్గాలోని సమాధులకు దర్శనం చేసుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. కొత్తగూడెం వాస్తవ్యుడు కీర్తిశేషులు గాజి గోవర్ధన్ మిత్రబృందం మూడువేల మంది భక్తులకు అన్నదానం చేసినారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఏసిపి వి.మాధవి ,జమ్మికుంట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించినారు. సందల్ షరీఫ్ కార్యక్రమం విజయవంతం కావడంతో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ, దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ మరియు కార్యవర్గ సభ్యులు ప్రజలకు పోలీస్ సిబ్బందికి,వైద్య ఆరోగ్య సిబ్బందికి, బస్సు అధికారులకు,విద్యుత్ అధికారులకు, వక్ఫ బోర్డ్ అధికారులకు,పత్రికా మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపినారు.

## బిజీగీర్ షరీఫ్ దర్గాను దర్శించుకున్న పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు



జమ్మికుంట, మే 29 (వాయిస్ టుడే): బిజిగిర్ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాల భాగంగా శుక్రవారం రోజున హుజురాబాద్ నియోజకవర్గం శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించారు. మత గురువు మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్థనలు చేసినారు,అనంతరం దర్గా కమిటీ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కి, గ్రామ సర్పంచ్ రాచపల్లి వనజ–రాజయ్య, గంద్రపల్లి సర్పంచ్ తోట కవిత– లక్ష్మణ్ , బిఆర్ఎస్ నాయకులు పిట్టల రమేష్, పొనగంటి సంపత్ ,పొనగంటి రాము చీలుమల్ల రామస్వామి శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సమీర్,మహమ్మద్ రఫీ,దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వహణ అధ్యక్షుడు మొహమ్మద్ తోఫిక్ హుస్సేన్,సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్,సభ్యులు సర్వర్,షా హుస్సేన్,,మొహమ్మద్ ఇర్ఫాన్ హుస్సేన్, మహమ్మద్ ఇమ్రాన్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



**బిజిగిరి దర్గాను అభివృద్ధి చేస్తాం: ప్రణవ్**

బిజిగిరి షరీఫ్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం చాధర్ సమర్పించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ వారు ఘన స్వాగతం పలికారు. కరీంనగర్ జిల్లా నుండే కాక ఇతర జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ఈ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని,దర్గాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఓటర్ మ్యాపింగ్‌పై అవగాహన

**బిఎల్ఏ–2ల నియామకం వారికి శిక్షణపై జిల్లా కాంగ్రెస్, కార్పొరేషన్ కాంగ్రెస్ విడివిడిగా సమీక్షలు**




కరీంనగర్, మే29(వాయిస్ టుడే): సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం,కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన సమీక్షా సమావేశాలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో చొప్పదండి నియోజకవర్గం, కరీంనగర్ కార్పొరేషన్ ముఖ్య నేతలతో వేర్వేరుగా భేటీ అయ్యారు.ఈ సమావేశాలకు మాజీ ఎమ్మెల్యే, కరీంనగర్ పార్లమెంటు పిసిసి సమన్వయకర్త కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు.ఓటర్ మ్యాపింగ్ పై అవగాహన,బిఎల్ ఏ–2ల నియామకం,సంఘటన్ సృజన్ అభియాన్ కమిటీల పనితీరు,బూత్ స్థాయి బలోపేతంపై మండల,పట్టణ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులకు అనుబంధ సంఘాల అధ్యక్షులకు నాయకులకు నేతలు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి జరుగుతున్న సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమాన్ని పరిశీలించడానికి పిసిసి సమన్వయకర్తగా విచ్చేసిన కూన శ్రీశైలం గౌడ్ గతంలో శాసన సభ్యులుగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు, భారత ఎన్నికల సంఘం ఈ సమగ్ర ఓటర్ సవరణ పేరుతో కొత్తగా ఓటర్లుగా చేర్చడం అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారిని ఏదైనా కారణంతోటి వాళ్లను ఓటర్ జాబితా నుంచి తొలగించే కార్యక్రమాన్ని మన ఎన్నికల సంఘం చేపట్టింది.చొప్పదండి నియోజకవర్గం పూర్తిగా గ్రామీణ ప్రాంతం,ఈ గ్రామంలోగాని ఏ బూతులు కానీ ఓటర్ ను తొలగించే కార్యక్రమం చాలా అరుదుగా జరుగుతుంది. జరగకపోవచ్చు కూడా ఇది కేవలం కరీంనగర్ లాంటి నగర ప్రాంతాల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది అలాగే బిజెపి వాళ్లు కొన్ని వర్గాల వారిని టార్గెట్ చేసుకొని వారిని తొలగించే కార్యక్రమం ముఖ్యంగా కరీంనగర్ హైదరాబాద్ లాంటి నగరాల్లో ఎక్కువ జరుగుతది. మన గ్రామీణ ప్రాంతంలో దీని ప్రభావం ఉండకపోవచ్చు.ఈ సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓట్లు ఉన్నాయా లేదా గ్రామంలో అందరి ఓట్లు ఉన్నాయా లేకపోతే కొత్తగా చేర్పించడం లాంటి విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఈ ఓటర్ సవరణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాను. టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూ కాంగ్రెస్ పార్టీ పై విష ప్రచారం చేస్తుంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలే స్టార్ క్యాంపెనియర్లుగా పనిచేస్తూ వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలి.రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే లక్ష్యంతో ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేయాలి, ఎందుకంటే దేశంలో దౌర్భాగ్యమైన పరిస్థితులు ఉన్నాయి పెట్రోల్ డీజిల్ రేట్లు నిరుద్యోగ సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఏ ఒక్క ఓటరును కూడా తొలగించకుండా 18 సంవత్సరాలు నిండిన యువకులను కొత్త ఓటర్లుగా చేర్పించే ప్రక్రియలో భాగస్వాములు కావాలని అన్నారు.కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ,రాహుల్ గాంధీ ఎస్ ఐఆర్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేంద్ర ఎన్నికల కమిషన్ ను ముందు పెట్టి కాంగ్రెస్ పార్టీ అనుకూల ఓటర్లను తొలగించే ప్రక్రియ చేపడుతుందని దానిపై ప్రతి పౌరునికి అవగాహన అవసరమని అన్నారు, కేవలం బిఎల్ఎ 2 లపై బాధ్యతను పెట్టకుండా ప్రతి బూతు నుండి కనీసం ఐదుగురు పార్టీ సభ్యులు బాధ్యత తీసుకొని కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ పార్టీ ఓటర్లను కాపాడుకునే విధంగా ఓటర్ మ్యాపింగ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరినారు. ఇలాంటి సాంకేతిక సమస్యలు ఉన్న మన పార్టీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధుల ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలి,పార్టీ సంస్థాగత నిర్మాణ విషయంలో కూడా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మరెన్నో నిర్మాణాత్మక చర్యలు తీసుకోబడతాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వారు చేస్తున్న కృషిలో మనమంతా భాగస్వామ్యం కావాలని అన్నారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో ఎస్ ఐ ఆర్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని,ఇప్పటికే కార్పొరేషన్ పరిధిలో బిఎల్ ఏ 2 ల నియామకం పూర్తయిందని త్వరలోనే వారికి శిక్షణ తరగతులు నిర్వహించే విషయం లోపల ఇప్పటికే అవగాహన కల్పించామని,ఏఐసీసీ,పీసీసీ ఆదేశాల మేరకు నగరంలో ఎన్నికల అధికారులు చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీకి నష్టం కలిగించే విషయాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా పార్టీ ఇస్తున్న సూచనలను ఆదేశాలను పాటిస్తున్నామని వైద్యుల అంజన్ కుమార్ పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశాలలో నాయకులు పిసిసి ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం,ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య,కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్,కర్ర సత్య ప్రసన్న రెడ్డి,బానోతు శ్రవణ్ నాయక్,కొరివి అరుణ్ కుమార్,పురం రాజేశం, వెన్నం రజిత రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జువ్వాజి హరీష్,సువిన్ యాదవ్, మహేందర్ మంత్రి, నాయకులు అబ్దుల్ రెహమాన్,కోల రమేష్, పురుమల్ల మనోహర్,ముద్దం తిరుపతి గౌడ్,సిరిపురం లావణ్య నాగప్రసాద్,గంట శ్రీనివాస్, పర్వతం మల్లేశం,గుమ్మడి రాజకుమార్, ఫహాద్,మూల కృష్ణారెడ్డి, కపిల్ మాధవ్,ముస్తాక్,నూనె గోపాల్ రెడ్డి,పెంట శేఖర్, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హుజురాబాద్ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

**కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్, మే 29 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణం, జమ్మికుంట పట్టణం సహా నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక ,ఇల్లంతకుంట, కమలాపూర్ ఐదు మండలాల్లో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించారు. వేసవి తీవ్రతతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి ప్రతి గ్రామానికి, ప్రతి కాలనీకీ తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన దళితబంధు పథకం రెండో విడతను త్వరితగతిన ప్రారంభించి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆలస్యం చేయకుండా అమలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి కీలకమైన వీణవంక మండల కేంద్రం లోని డబుల్ రోడ్డు,రాచపల్లి రోడ్డు, పోతిరెడ్డిపల్లి రోడ్డు, కోర్కల్ రోడ్డు, నాగంపేట రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్ల దుస్థితి కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులు పండించిన మక్కజొన్న కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా 2దీఎఖ ఇళ్ల పంపిణీని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి నిజమైన అర్హులైన పేద కుటుంబాలకు అందజేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కూడా రాజకీయాలకు అతీతంగా నిజమైన పేదలను గుర్తించి ఎంపిక చేయాలని సూచించారు. హుజురాబాద్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు స్థానిక సమస్యలను కూడా కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

## జిల్లా గ్రంథాలయ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్, మే29(వాయిస్ టుడే): నగరపాలక సంస్థ పరిధిలో రూ.7 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పరిశీలించారు.నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి తనిఖీ చేసిన ఆయన, పనులను నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నూతన గ్రంథాలయం విద్యార్థులు,యువత మరియు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో ఉపయోగపడే విధంగా ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్నట్లు మేయర్ తెలిపారు.నగర ప్రజలకు విజ్ఞాన కేంద్రంగా గ్రంథాలయం నిలవాలని ఆకాంక్షించారు.భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని,ప్రతి దశలో ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు.స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టు నగరానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురానుందని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రబుల్ దేశాయ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా**



హుజురాబాద్, మే 29 (వాయిస్ టుడే): హుజురాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, డెలివరీ అయిన మహిళలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డెలివరీ అయిన మహిళలకు “కేసీఆర్ కిట్” అందించేవారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని నిలిపివేసిందని విమర్శించారు. వెంటనే కేసీఆర్ కిట్ పథకాన్ని తిరిగి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోమని హెచ్చరించిన ఎమ్మెల్యే, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి మరిన్ని ఆధునిక వైద్య పరికరాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే సరిపడా వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పదోన్నతి పొందిన అధికారులకు ఘన సన్మానం

కరీంనగర్, మే29(వాయిస్ టుడే): వాసుదేవా హాస్పిటల్ మరియు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రజాసేవలో విశిష్ట సేవలందిస్తూ ఇటీవల పదోన్నతులు పొందిన అధికారులను సన్మానించారు.ఈ సందర్భంగా పెద్దపెల్లి ఆర్డీఓగా పదోన్నతి పొందిన రాజేశ్వరి,సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన వీర తిరుపతి ని శాలువాలతో సత్కరించి అభినందించారు.డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూసమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులను గుర్తించి సన్మానించడం అలయన్స్ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటని తెలిపారు. పదోన్నతి పొందిన అధికారులు ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు. అలాగే స్వదేశీ సేవా సంస్థ అయిన అలయన్స్ క్లబ్‌లో చేరాలని ఆహ్వానించగా,వారు సంతోషంగా అంగీకరించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్,పుల్లల శ్యామ్,సుద్దపెల్లి ప్రసాద్,సాగర్ రెడ్డి,పండుగ నాగరాజు, సుధాకర్,ఆనంద్ శర్మ,ఇంజనీర్ కొల అన్నారెడ్డి,ఇంజనీర్ ఈద కుమారస్వామి,నాగేశ్వర్, వెంకటేశ్వర్లు, పీడీజీలు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**